http://www.agnidharanews.com

# అగ్నిధార

గురువారం 4 సెప్టెంబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం

# కాళేశ్వరం స్కాం

- కాళేశ్వరం స్కాం విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు పాటిస్తోంది
- అసెంబ్లీలో సీబీఐ విచారణకు లేఖ రాసి.. హైకోర్టులో బలమైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు సహకరిస్తున్నారు
- బీజేపీ లీగల్ టీం పవర్ ఫుల్‌విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై సీబీఐ విచారణ ఎందుకు అడగడం లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్

కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించింది కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై నేరుగా సీబీఐ విచారణ కోసం లేఖ రాసి ఉంటే హైకోర్టులో కేసీఆర్ కు రిలీఫ్ వచ్చేదే కాదు. కాళేశ్వరం స్కాం విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు పాటిస్తోంది అసెంబ్లీలో సీబీఐ విచారణకు లేఖ రాసి.. హైకోర్టులో బలమైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు సహకరిస్తున్నారు బీఆర్ఎస్ స్కాంలను నిరూపించడంలో కాంగ్రెస్ లీగల్ టీం పూర్తిగా విఫలమైంది. బీజేపీ లీగల్ టీం పవర్ ఫుల్‌విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై సీబీఐ విచారణ ఎందుకు అడగడం లేదు ఫార్ములా ఈ రేస్ స్కాం, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాంపై సీబీఐ విచారణకు సిద్ధమా,నక్సలిజం ఓ ఫిలాసఫీ సిద్ధాంతం,

- మిగతా3లో



## కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం

- “పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు
- వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు
- కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు.
- అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది.
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

## పంపకాల్లో తేడాలొచ్చే

# కొట్లాటలు

### సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం

### బీఆర్ఎస్ అనే పాములో కాలకూట విషం ఉంది

- ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామమే లేదు..
- గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు
- ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవి
- ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు
- “పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా
- ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు
- రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది



హైదరాబాద్/భద్రాద్రి కొత్తగూడెం

హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. “పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా

- మిగతా3లో

## భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం

- కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు
- గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ కొనుగోలుకు సిద్ధం
- భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యాతో చర్చలు



## కాంగ్రెస్‌ది దండుపాళ్యం బ్యాచ్

- ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికల తర్వాత చెప్పుల జాతర
- “ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని అంటున్నారు
- కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్‌సాగర్ వంటివి రోజుకు రెండు నింపొచ్చు
- దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు.
- 2023 ఎన్నికల్లో మనం ఓవర్ కాన్ఫిడెంట్‌గా పోయాం
- ఎక్కడా కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి చెప్పలేదు.
- బీజేపీ,కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికల తర్వాత చెప్పుల జాతర అన్నట్టుగా కాంగ్రెస్ సర్కార్ పాలన ఉందని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులకు కేసీఆర్ చేసిన మేలు ప్రభాకర్ రావు వివరంగా చెప్పారు. కానీ ఆశ్చర్యం ఏందంటే సింగరేణి బెల్ట్‌లో ఉన్న 13 నియోజకవర్గాల్లో ఓడిపోయాం. ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూరు మంచిర్యాల, గోదావరి పరివాహక ప్రాంతంలోని రామగుండం,

- మిగతా3లో





## పాక్, అఫ్గాన్ మైనార్టీలకు కేంద్రం ఊరట..

- పౌరసత్వ నిబంధనలు సడలింపు
- ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తాం
- తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం

# నేను పార్టీలో చేరను

- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి సొమ్ముతో 2018లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీశ్ నిధులు ఇచ్చారు
- కేసీఆర్, కేటీఆర్ ఓటమికి కుట్ర చేశారు
- దుబ్బాక, హుజురాబాద్ ఓటములకు కూడా హరీషే కారణం
- ప్రస్తుతానికి మాత్రం బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా
- మా అమ్మను కలవలేక పోతున్నందుకు బాధగా ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు
- తెలంగాణ జాగృతి కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా



హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి సస్పెండైన ఎమ్మెల్సీ కవిత మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి సొమ్ముతో 2018లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ నిధులు ఇచ్చారని, కేసీఆర్, కేటీఆర్ ఓటమికి కుట్ర చేశారని ఆరోపించారు. దుబ్బాక, హుజురాబాద్ ఓటములకు కూడా హరీషే కారణమని పార్టీ నుంచి తన సస్పెన్షన్‌కు ఆయనే కారణమని కవిత అన్నారు. తాను ఏ పార్టీలో చేరబోనని.. తెలంగాణ జాగృతి కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ కవిత మాజీమంత్రి హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ అయ్యాక ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆమె.. కాళేశ్వరం ప్రాజెక్టులో వచ్చిన అవినీతి సొమ్ముతో 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ అడిషనల్ ఫండింగ్ ఇచ్చారని ఆరోపించారు. ఏదైనా అటు ఇటూ అయితే తన వద్ద ఎమ్మెల్యేలు ఉండాలనే

- మిగతా3లో

## ‘పంజాబ్ డబ్బు పంజాబ్ ప్రజలకే’

- రూ.3.25 కోట్ల నిధులు ప్రకటించిన రాఘవ్ చద్దా
- ‘ఇది పంజాబ్ డబ్బు. పంజాబ్ ప్రజల కోసం
- పంజాబ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం, పునరావాసం కోసం ఈ నిధులు వినియోగిస్తాం





## సీఏఏ కింద ముగ్గురు విదేశీయులకే పౌరసత్వం కల్పించాం

- పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మరో 9 మంది అంశం పర్యశీలినలో ఉన్నట్లు సీఎం వెల్లడి
- సుమారు 20 నుంచి 25 లక్షల మందికి అస్సాంలో పౌరసత్వం ఇస్తారని ఆరోపణలు వస్తున్నాయి
- కానీ ఇప్పటికి 12 దరఖాస్తులే అందాయి



## కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం

- భాజపా తీర్థం పుచ్చుకుంటారని విమర్శలు
- సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గీయుల మధ్య కాక చల్లారడం లేదు
- పార్టీని వీడి భాజపా తీర్థం పుచ్చుకుంటారని ఇరువురి మద్దతుదారులు పరస్పరం విమర్శలు
- రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను పదవి నుంచి తప్పించారనే ఆరోపణలు

# భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం



**న్యూ ఢిల్లీ :** పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయమై మాస్కోతో చర్చలు ప్రారంభించింది. ఈ మేరకు రష్యా అధికారులను ఊటంకిస్తూ అక్కడి మీడియా వెల్లడించింది. భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యా తో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. భారత్ ఇప్పటికే ఎస్-400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. పాకిస్థాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్-400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్-400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది.చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఇవ్వాల్సిన మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది.ఎస్-400 రక్షణ వ్యవస్థ అంటే ఏంటి?ఎస్-400 ట్రయాంఫ్ అనేది భూమిపై నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ. దీన్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి కూడా మోహరించవచ్చు. ఆకాశంలో దూసుకొచ్చే శత్రువుల జెట్స్, రాకెట్లను ఇది భూమిపై నుంచే కూల్చివేయగల సామర్థ్యం వీటికి ఉంది. విమానాలు, మానవరహిత వైమానిక విమానాలు, క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేస్తుంది. ఇది టెర్మినల్ బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తక్షణమే వీటిని 1993లో అభివృద్ధి చేయడం ప్రారంభించారు. మిస్సైల్ స్టోరేజ్ కంటైనర్లు, లాంచర్లు, రాడార్లు ఇలా వివిధ రకాల ఆయుధాలతో దీన్ని తయారు చేశారు. 2007వ సంవత్సరంలో ఇది వినియోగంలోకి వచ్చింది. రష్యాకు చెందిన ఈ ఎస్-400 మిస్సైళ్లు.. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైళ్ల రక్షణ వ్యవస్థలో మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలుగా పేర్కొంటారు.ఎస్-400 ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్‌ని ధ్వంసం చేస్తుంది. ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటి రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్-400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం, 2020-2024 మధ్య కాలంలో భారత్ ఆయుధ దిగుమతుల్లో 36 శాతం వాటా రష్యాదే. బ్రహ్మోస్ క్షిపణులు, సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు, టీ-90 ట్యాంకులు, ఏకే-203 రైఫిళ్ల తయారీ వంటి ఎన్నో కీలక రక్షణ ప్రాజెక్టుల్లో ఇరు దేశాలు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరో భారీ డీల్‌కు ఇరు దేశాలు సిద్ధమవడం విశేషం.

# కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం



**బెంగళూరు:** కర్ణాటక కాంగ్రెస్‌లో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గీయుల మధ్య కాక చల్లారడం లేదు. పార్టీని వీడి భాజపా తీర్థం పుచ్చుకుంటారని ఇరువురి మద్దతుదారులు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజన్న భాజపాలో చేరబోతున్నారంటూ ఇటీవల ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ వ్యాఖ్యానించారు. రాజన్న రాష్ట్ర సహకార మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను పదవి నుంచి తప్పించారనే ఆరోపణలు వినిపించాయి. తన తండ్రి రాజన్న పార్టీ మారుతున్నారని ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ రాజేంద్ర రాజన్న తీవ్రంగా స్పందించారు. భాజపాలో చేరే బృందంలో బాలకృష్ణ ఉన్నారని ప్రత్యారోపణలు చేశారు. సీఎం పదవి కోసం పాకులాడుతున్న నేత(డీకే శివకుమార్) వెంట వెళ్లబోతున్నారని జోస్యం చెప్పారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేరు ప్రస్తావించకుండానే రాజేంద్ర పలు విమర్శలు చేశారు. తన తండ్రికి వ్యతిరేకంగా ఆయన కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తాము సీఎం సిద్ధరామయ్యకు సన్నిహితులం కాబట్టే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు.

**చనిపోయిన నా తల్లినీ రాజకీయాల్లోకి లాగారు**

రాజన్న పదవి పోవడం వెనక కొందరి 'రహస్య హస్తం' ఉందని రాజేంద్ర రాజన్న ఆరోపించారు. 'కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని రాజన్న చెప్పారు. కాంగ్రెస్ వల్లే పదవి దక్కిందని, చివరివరకు అందులోనే కొనసాగుతానని ఇదివరకే స్పష్టం చేశారు' అని వెల్లడించారు. రాజన్న అసెంబ్లీలో ఆరెస్సెస్ గీతం పాడలేదని, చిన్నప్పటినుంచి ఆయనకు ఆరెస్సెస్ శాఖల గురించి తెలియదని పరోక్షంగా డీకేకు చురకలంటించారు. రాజన్న సొంత భావజాలంతో పని చేసే వ్యక్తి అని కొనియాడారు. డీకే శివకుమార్ విధేయుడు హెచ్‌సీ బాలకృష్ణ ఇటీవల మాట్లాడుతూ.. మంత్రిగా రాజన్న ప్రవర్తన, వాడిన భాష ఆయన పతనానికి కారణమని విమర్శించారు. పదవి పోవడం వెనక ఎలాంటి కుట్ర లేదని పేర్కొన్నారు. 'ప్రస్తుతం ఆయన వేరే పార్టీలోకి వెళ్లే ప్రయత్నాల్లో ఉన్నారు. భాజపాకు దరఖాస్తు కూడా పెట్టుకున్నారు. అందుకే మా నాయకుడిని దూషిస్తున్నారు. అయినప్పటికీ మా నాయకుడు ఎలాంటి కుట్ర చేయలేదు. మంత్రిగా ఉన్నప్పుడు రాజన్న చేసిన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకునే అధిష్ఠానం పదవి నుంచి తప్పించింది. ఆయన పార్టీ వీడటం ఖాయం. కాంగ్రెస్ అధికారంలో లేకపోతే ఇప్పుడే వెళ్లిపోతారు' అని వ్యాఖ్యానించారు. దీంతో డీకే, సిద్ధూ వర్గీయుల మధ్య దూరం మరింత పెరిగింది.

# వాటి గురించి ఏనాడైనా ప్రశ్నించారా..
# మరి వీటిపై ఎందుకు మాట్లాడుతున్నారు

**ఇంటర్నెట్‌డెస్క్:** వీధి కుక్కల అంశంపై ప్రముఖ నటుడు కమల్ హాసన్ నటించిన ఓ చిత్రంలోని డైలాగ్ వైరల్ అవుతోంది. అంతేగాకుండా మీడియా అడిగిన ప్రశ్నకు తాజాగా ఆయన స్పందించారు. కమల్ హాసన్ నటించిన 'ఆళవందాన్' చిత్రం 2001లో విడుదలైంది. అందులో శునకాల గురించి ఉన్న ఓ డైలాగ్ ప్రస్తుతం తమిళనాడులో వైరల్‌గా మారింది. "నేను పెంచిన కుక్కను నేను ఎలా చంపగలను. ఒకవేళ అది పిచ్చిది అయితే మాత్రం దానిని చంపాలి" అని ఆ చిత్రంలో ఒక సంభాషణ ఉంది. వీధి కుక్కల సమస్య గురించి ఆయన ఎన్నో ఏళ్ల క్రితమే అవగాహన కల్పించారంటూ దానిపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఈ తరుణంలో చెన్నై విమానాశ్రయంలో కమల్ మీడియాతో మాట్లాడారు. "ఈ సమస్యకు పరిష్కారం చాలా సులభం. ఎన్నో శతాబ్దాల పాటు భారాన్ని మోసిన గాడిద ఈ రోజు కనుమరుగైనందుకు ఎవరైనా చింతిస్తున్నారా..? వాటిని రక్షించడం గురించి ఎవరైనా మాట్లాడారా..?అన్ని ప్రాణులను కాపాడమని కేవలం కుక్కల విషయంలోనే ఎందుకు మాట్లాడుతున్నారు..?" అని ప్రశ్నించారు.



వివక్ష పోయి గౌరవం పెరిగింది!

వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం (%ూబజూతీవఎవ జశీబతీ%) ధర్మాసనం 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని కొన్నివారాల క్రితం ఆదేశించింది. అనంతరం రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది.

## పాక్, అఫ్గాన్ మైనార్టీలకు కేంద్రం ఊరట..



**ఇంటర్నెట్ డెస్క్:** పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తామని పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గతేడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ప్రకారం.. 2014 డిసెంబరు 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.

పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) 2025లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. "అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసల కారణంగా భయంతో డిసెంబరు 31, 2024 తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం చర్యలు తీసుకుంటుంది. చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు. ఇకపై వారికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోతాయి. దశాబ్దాలతరబడి కాందిశీకుల్లా బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది. దేశంలో ఎక్కడికైనా వారు రాకపోకలు సాగించొచ్చు. ఆస్తులు కొనవచ్చు." అని హోంశాఖ వెల్లడించింది.

**ఏమిటీ సీఏఏ నిబంధనలు?**

పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గతేడాది పౌరసత్వ సవరణ చట్టం-2019 ని అమల్లోకి తెచ్చింది. సీఏఏ - 2019 చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. దరఖాస్తు ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది.

## సీఏఏ కింద ముగ్గురు
## విదేశీయులకే పౌరసత్వం కల్పించాం



**గౌహతి:** అస్సాంలో కేవలం ముగ్గురు విదేశీయులకు మాత్రమే పౌరసత్వ సవరణ చట్టం 2019 కింద భారతీయ పౌరసత్వాన్ని కల్పించినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. మొత్తం 12 మంది దరఖాస్తు చేసుకోగా, దాంట్లో ముగ్గురికే పౌరసత్వం ఇచ్చినట్లు చెప్పారు. సీఏఏ ద్వారా లక్షల సంఖ్యలో విదేశీయులు పౌరసత్వం పొందే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో అస్సాం సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మరో 9 మంది అంశం పర్యశీలినలో ఉన్నట్లు సీఎం వెల్లడించారు. సుమారు 20 నుంచి 25 లక్షల మందికి అస్సాంలో పౌరసత్వం ఇస్తారని ఆరోపణలు వస్తున్నాయని, కానీ ఇప్పటికి 12 దరఖాస్తులే అందాయని, దీన్ని బట్టి మీరే అర్థం చేసుకోవాలని సీఎం అన్నారు. కొత్త సీఏఏ చట్టం కింద పౌరసత్వం పొందిన తొలి వ్యక్తిని దులన్ దాస్‌గా గుర్తించారు. అతని వయసు 50 ఏళ్లు. ఆగస్టు 2024లో ఆయనకు భారతీయ పౌరసత్వం వచ్చింది. బంగ్లా, పాక్, ఆఫ్ఘన్ దేశాల్లో మతపరమైన వేధింపులకు గురై భారత్‌లో ఆశ్రయం కోసం వచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, క్రైస్తవులు, బౌద్ధులకు పౌరసత్వం కల్పించేందుకు సర్కారు సీఏఏ చట్టాన్ని తయారు చేసింది. అయితే 2014, డిసెంబర్ 31వ తేదీ లోపు ఇండియాలోకి ప్రవేశించి, అయిదేళ్లు పూర్తి చేసుకున్న వారికి పౌరసత్వం ఇవ్వనున్నారు.

## 'పంజాబ్ డబ్బు పంజాబ్ ప్రజలకే'..



**చండీగఢ్:** భారీ వర్షాలు, వరదలకు ప్రభావితమైన పంజాబ్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ రాఘవ్ చద్దా రూ.3.25 కోట్ల నిధులు ప్రకటించారు. పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆయన తన ఎంపీలాడ్స్ నిధుల నుంచి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 'ఇది పంజాబ్ డబ్బు. పంజాబ్ ప్రజల కోసం' అని భావోద్వేగంతో అన్నారు. ఒక వీడియో ద్వారా పంజాబ్ ప్రజలకు సంఘీభావం తెలిపారు. ప్రతి ఒక్కరి భద్రత కోసం ప్రార్థించారు. వరదల కారణంగా 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినందుకు సంతాపం తెలిపారు. కాగా, పంజాబ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం, పునరావాసం కోసం ఈ నిధులు వినియోగిస్తామని రాఘవ్ చద్దా తెలిపారు. రూ.3.25 కోట్ల సహాయాన్ని పంజాబ్‌లోని రెండు అత్యంత ప్రభావిత జిల్లాలైన గురుదాస్‌పూర్, అమృత్‌సర్‌కు కేటాయించినట్లు చెప్పారు. గురుదాస్‌పూర్ జిల్లాలోని వరద రక్షణ కట్టలను బలోపేతం చేయడానికి, మరమ్మతుల కోసం రూ.2.75 కోట్లు, అమృత్‌సర్ జిల్లాలో సహాయ, పునరావాస పనులకు రూ.50 లక్షలు ఇస్తానని ఆయన తెలిపారు. మరోవైపు చరిత్రలో అత్యంత దారుణమైన వరదలతో పంజాబ్ పోరాడుతున్నదని రాఘవ్ చద్దా తెలిపారు. పంజాబ్ వరదల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతానని చెప్పారు. వరదలతో అతలాకుతలమైన రాష్ట్రానికి మద్దతు కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. వరద బాధిత ప్రజలకు సహాయ సహకారాలు అందించిన భారత సైన్యం, బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, ఎన్జీవోలు, పౌర సమాజం, స్థానిక యువత, విపత్తు నిర్వహణ బృందాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం

-మొదటిపేజీ తరువాయి

అని సీఎం చెబితే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అనుకూలంగా మాట్లాడటం సరికాదు.కష్టపడే వాళ్లకు పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావే నిదర్శనం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక సీట్లను గెలిపించి బాధ్యత నాదేబీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించే గ్రామానికి రూ.5 లక్షల నజరానా..బీజేపీ జడ్పీటీసీని గెలిపించే మండలానికి రూ.10 లక్షల నజరానా9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా.పంచాయతీలకు నయాపైసా ఇయ్యకుండా 20 నెలలు పాలించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దేకేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరపాలనుకుంటున్నారు.కేంద్ర నిధులొస్తే దండుకోవాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారుప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నాయి. నక్సలైట్లు కాల్చి చంపిన కాంగ్రెస్ నేతలు చిట్టెం నర్సిరెడ్డి, శ్రీపాదరావు, రాగ్యానాయక్ కుటుంబ సభ్యులారా.. మీరు ఆ ఫిలాసఫీని సమర్థిస్తారా?వరదల్లో కామారెడ్డితోపాటు కాంగ్రెస్ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కొట్టుకుపోయింది కామారెడ్డి డిక్లరేషన్ లో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పనేలేదు.నక్సలైట్ల విషయంలో మా లైన్ వెరీ క్లియర్వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు:ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించిందన్నారు. కాళేశ్వరం విచారణ విషయంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతోందన్నారు. అసెంబ్లీలో సీబీఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. హైకోర్టులో మాత్రం సరైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన స్కాంల విషయంలో ఎడతెరిపి లేని విచారణలతో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని



ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశంతోపాటు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ కేసు, గొర్రెల స్కాం కేసులను సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. నక్సలిజం ఫిలాసఫీ అని రేవంత్ రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి దానికి అనుకూలంగా మాట్లాడటం విడ్డూరమన్నారు. నక్సలైట్లు కాల్చి చంపిన కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులైన శ్రీధర్ బాబు, పర్ణికారెడ్డి నక్సలిజం ఫిలాసఫీని ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల విషయంలో కేంద్రం వెరీ క్లియర్ గా ఉందని, వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని అంతమొందించి తీరుతామని ఉద్ఘాటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ కు విచ్చేసిన నూతన అధ్యక్షులు రామచంద్రావుకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా కరీంనగర్ లోని కొండా సత్యలక్ష్మి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో బండి సంజయ్ భావో.బండి సంజయ్ ప్రసంగంలోని హైలైట్స్..బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్. రామచంద్రరావు పార్టీకి చేసిన సేవలు, త్యాగాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు అనేకం. కష్టపడి పనిచేస్తే పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావు ఉదాహరణ. ఎంతో మంది కార్యకర్తలు అరెస్టైతే కోర్టుల్లో వాదించి వారిని విడిపించిన నాయకుడు రామచంద్రరావు. బీజేపీలో అద్భుతమైన లీగల్ టీం ఉంది. కాంగ్రెస్ కు సరైన లీగల్ టీం లేదు కాబట్టే అన్నింట్లోనూ ఫెయిలవుతున్నారు. రామచంద్రరావు అధ్యక్షుడు కావడం కార్యకర్తల్లో విశ్వాసం ఏర్పడింది. తెలంగాణలో ఎఎప్పుడు ఎన్నికలు జరిగినా రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. రామచంద్రావు ఆధ్వర్యంలో గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడం తథ్యం.బీఆర్ఎస్ పార్టీ పేరెత్తితే జనం అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీతో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించి రామచంద్రరావుకు అప్పగిస్తా. పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సింబల్ పై పోటీ చేసే బీజేపీ అభ్యర్థులను గెలిపించండి. ఏ గ్రామంలోనైతే బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించు కుంటారో. ఆ గ్రామానికి 5 లక్షల రూపాయలు ఇస్తా. ఏ మండలంలోనైతే బీజేపీ అభ్యర్థిని జడ్పీటీసీని గెలిపించుకుంటారో ఆ మండలానికి 10 లక్షలు ఇస్తా. దీంతోపాటు మొన్నటి దాకా సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినం. బీజేపీని గెలిపించిన వెంటనే 9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 1 నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా.తెలంగాణలో కాషాయ జెండా ఎగరేసేలా చేద్దాం.కార్యకర్తలారా మీ అందరినీ గెలిపించుకునే బాధ్యత నాది. అట్లాగే గెలిసే అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తాం. సర్వే చేస్తున్నాం. ఇందులో వర్గాలకు తావు లేదు. అట్లాగే కష్టపడి పనిచేసే కార్యకర్తలు గెలిచే అవకాశం లేకపోతే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులిచ్చి న్యాయం చేస్తాం.

# నేను పార్టీలో చేరను

-మొదటిపేజీ తరువాయి

ఉద్దేశ్యంతోనే ఫండింగ్ చేశారన్నారు. నిజామాబాద్‌లో తన ఓటమికి, కేసీఆర్, కేటీఆర్ ఓటమికి కూడా హరీష్ రావు కుట్రలు చేశారని ఆరోపించారు.కేటీఆర్‌ను ఓడించేందుకు సిరిసిల్లకు రూ.60 లక్షలు పంపించారన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఓటమలుకు కూడా హరీషే కారణమని అన్నారు. జగ్గారెడ్డి, విజయశాంతి, విజయరామారావు, రఘునందన్ రావు, ఈటల వంటి వారు పార్టీ వీడింది హరీష్ రావు వల్లేనని అన్నారు. ఆ ఆరడుగుల బుల్లెట్ ఇప్పుడు తనకు గాయం చేసిందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి తాను 20 ఏళ్లు సేవలు చేస్తే కుట్రలు చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయ్యేలా చేశారన్నారు.మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావుపైనా సంచనల కామెంట్స్ చేశారు. సంతోష్ కూరలో ఉప్పు లాంటి వాడని అన్నారు. హరితహారం కేసీఆర్ పెడితే.. గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో నకిలీ కార్యక్రమం చేపట్టాడని అన్నారు. చిరంజీవి, ప్రభాస్ లాంటి సినీ నటులను మోసం చేసి గ్రీన్ ఇండియా కార్యక్రమంలో పాల్గొనేలా చేసి ఫార్టెస్ట్‌ను కొట్టేద్దామని సంతోష్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. తనకంటూ ఓ కోటరి పెట్టుకొని తన స్నేహితులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ కుమార్‌లకు పదవులు ఇప్పించుకున్నారన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత తాను కాంగ్రెస్, బీజేపీలో వెళ్తున్నాంటూ ప్రచారం జరుగుతోందని కవిత వెల్లడించారు.తన రాజకీయ భవిష్యత్తుపైనా క్లారిటీ ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగా జాగృతి పని చేసిందని.. అందుకే తెలంగాణ జాగృతి కార్యకర్తలు, సామాజిక తెలంగాణ మేధావులు, అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకొని కార్యచరణ ప్రకటిస్తానని కవిత స్పష్టం చేశారు. ఈ మె?త్తం వ్యవహారంలో తనకు ఒకటే ఒక బాధ ఉందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు పక్కన పెడితే తన తల్లిని కలుసుకోలేక పోతున్నాననే బాధ కలుగుతుందని అన్నారు. పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కవిత వెల్లడించారు.

### ఎమ్మెల్సీ పదవికి రాజీనామా...

బీఆర్ఎస్ పార్టీ తనమీద సస్పెన్షన్ వేటు వేయడంతో ఎమ్మెల్సీ కవిత కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీమానా చేశారు. తన రాజీనామా లేఖను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి పంపించారు. పార్టీ నుంచి సస్పెన్సన్ తరువాత కవిత తొలిసారి మీడియాతో మాట్లాడుతూ.. హరీష్ రావు వల్లే ఎందరో బీఆర్ఎస్ పార్టీని వీడారని ఇప్పటికైనా పార్టీ పెద్దలు కేసీఆర్, కేటీఆర్ గమనించాలన్నారు. విజయశాంతి, విజయరామారావు, మైనంపల్లి హన్మంతరావు, ఈటల రాజేందర్ పార్టీని వీడారని చెప్పారు.బీసీ బిడ్డలతో, సామాజిక తెలంగాణ కోసం పాటుపడే మేధావులతో, జాగృతి నాయకులు, కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా అన్నారు. నేను ఏ పార్టీలో చేరడం లేదు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు.. నేను మొండి దాన్ని.. ఆత్మస్థైర్యం ఉన్న మనిషిని అన్నారు. ప్రస్తుతానికి మాత్రం బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని పేర్కొన్నారు. మా అమ్మను కలవలేక పోతున్నందుకు బాధగా ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కేటీఆర్‌ను ఎన్నికల్లో ఓడించేందుకు హరీష్ రావు తీవ్రంగా ప్రయత్నించారని.. ఆరడుగుల బుల్లెట్ మీకు గాయం చేయాలని చూసింది. సిరిసిల్లలకు రూ.60 లక్షల రూపాయలు సైతం పంపారు. మరోవైపు సంతోష్ కుమార్ చెప్పులో రాయి.. చెప్పులో జోరిగలా మారాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సంతోష్ కు ధనదాహం ఎక్కువని, హరీష్ రావుతో కలిసి మా ఫ్యామిలీపై కుట్రలు చేశారంటూ ఏకిపారేశారు. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల్లో పార్టీ ఓటమికి హరీష్ రావు కారణం. ఇప్పటికైనా మన కుటుంబం మీద జరుగుతున్న కుట్రలను గమనించాలని లేకపోతే మరింత డ్యామేజీ జరుగుతుందని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నన్ను ఓడించడానికి హరీష్ రావు ప్రయత్నించారు. నిజామాబాద్‌లో ఎమ్మెల్యేలను మానేజ్ చేసి తనను ఓడించారని కవిత మరో సంచలనానికి తెరతీశారు.కవిత చేస్తున్న సొంత రాజకీయాలు, పార్టీ నేతల మీద ఆమె చేస్తున్న వ్యాఖ్యలతో నిన్న బీఆర్ఎస్ నుంచి ఆమెను సస్పెండ్ చేయడం తెలిసిందే. తాజా పరిణామాలతో తీవ్ర ఆవేదన చెందిన కవిత అటు ఎమ్మెల్సీ పదవికి, ఇటు బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మీడియాతో మాట్లాడుతూ తన రాజీనామా నిర్ణయాన్ని వెల్లడించిన కవిత ఈ మేరకు లేఖలు విడుదల చేశారు. '

## కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం

హైదరాబాద్: కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. “పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం”అని అన్నారు.

## పంపకాల్లో తేడాలొచ్చే కొట్లాటలు..

-మొదటిపేజీ తరువాయి

సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాం”అని రేవంత్‌రెడ్డి అన్నారు.

### ఇవాళ వాళ్ళేతన్నుకుని చస్తున్నారు

బీఆరెస్, కవిత వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని బతకనివ్వమని ఆనాడు శాసనసభ్యులు కాకుండా అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు. ఇవాళ వాళ్ళేతన్నుకుని చస్తున్నారు.. ఒకరినొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని అన్నారు. ఎవరూ అక్కర్లేదు వాళ్లను వాళ్ళే పొడుచుకుంటారు. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా వచ్చి కుటుంబంలో తగాదాలు పెట్టుకుంటున్నారు . కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు. పాపం ఊరికే పోదు.. ఆ పాపాలు వెంటాడుతూనే ఉంటాయి.. ఖచ్చితంగా అనుభవించాల్సిందే. ఒకరివెనక ఒకరు ఉన్నారని కొందరు మాట్లాడుతున్నారు. అంత చెత్తగాళ్ళ వెనక నేనెందుకు ఉంటాను. నేను నాయకుడిని.. ఉంటే ముందుంటా.. నా వాళ్లకు తోడుగా ఉంటా . వాళ్ళ కుటుంబంలో వాళ్లు వాళ్లు కత్తులతో పొడుచుకుని హరీష్, సంతోష్ వెనక రేవంత్ రెడ్డి ఉన్నారని ఒకరంటే, లేదు లేదు కవిత వెనకాల రేవంత్ రెడ్డి ఉన్నారని ఇంకొకరంటున్నారు. మీరంతా దిక్కుమాలినవారని తెలంగాణ ప్రజలు బండకేసి కొట్టారు. అన్నం తినేవారు ఎవరైనా మీ వెనక ఉంటారా ? దయచేసి మీ కుటుంబ పంచాయతీలనో? మీ కుల పంచాయతీ లోనో.. మమ్మల్ని లాగకండి . మాకు ఎలాంటి ఆసక్తి లేదు. మిమ్మల్ని ఎప్పుడో ప్రజలు తిరస్కరించారు . కాలం చెల్లిన నోటు లాంటిది ఆ పార్టీ.. కాలగర్భంలో కలిసిపోతుంది. ప్రకృతి ఉంటుంది.. ప్రకృతి శిక్షిస్తుందని అన్నారు.

### గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ: బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తున్న ఆయన చంద్రుగొండ దామరచర్ల బహిరంగ సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు.

### పంపకాల్లో తేడాలొచ్చే కొట్లాటలు..

లక్ష కోట్లు దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు.

### ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామమే లేదు..

దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామమే లేదని.. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు.

# కాంగ్రెస్‌ది దండుపాళ్యం బ్యాచ్

-మొదటిపేజీ తరువాయి

మంథని, భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలోని ఇల్లందు, సత్తుపల్లి, కొత్తగూడెంలో ఒక్క సీట్లో కూడా గెలవలేదు. దాని గురించి ఆలోచించాం. వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన 10 హామీల్లో 8 హామీలు పూర్తి చేశాం. రెండు పాక్షింగా మిగిలాయాని చర్చించాం. 2023 డిసెంబర్ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. తర్వాత వచ్చిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో కూడా పార్టీకి నష్టం జరిగింది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు అవుతుంది. ఈ కాలంలో ఒక్కటి మాత్రం జరిగింది.. ఏ ఒక్కరిని అడిగినా అప్పుడే బాగుండేది అని అంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు అగమ్య గోచరంగా ఉందని అంటున్నారు. ముఖ్యంగా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. యూరియా సంక్షోభం తీవ్రంగా ఉంది. రాత్రి పూటనే లైన్లు కడుతున్నారు. ఎన్నికల ముందు హామీల జాతర.. ఇప్పుడేమో చెప్పుల జాతర అన్నట్టుగా పీఏసీఎస్ కేంద్రాల వద్ద రైతులు చెప్పులు పెట్టి యూరియా కోసం నిరీక్షిస్తున్నారు. భయంకరంగా చెప్పులు కనబడుతున్నాయి. ఆనాటి రోజులు రేవంత్ రెడ్డి తీసుకొచ్చాడు అని రైతులు మండిపడుతున్నారు. రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు.. ప్రజలు మా చేతుల్లో మోసపోవాలని కోరుకుంటారు అని రేవంత్ రెడ్డి అన్నాడు.. అదే చేశాడు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ అన్నారు.

కాంగ్రెస్, భాజపా కలిసి భారత రాష్ట్ర సమితిపై కుట్ర చేస్తున్నాయి: కేటీఆర్

కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎర్రవల్లిలో మీడియాతో ఆయన మాట్లాడారు. “ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవేని అంటున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్‌సాగర్ వంటివి రోజుకు రెండు నింపొచ్చు. ఆ ప్రయత్నమే కేసీఆర్ చేశారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారు. సీబీఐ అనేది భాజపా జేబు సంస్థ అని రాహుల్‌గాంధీ రోజూ అంటున్నారు. కాంగ్రెస్, భాజపా కలిసి భారత రాష్ట్ర సమితిపై కుట్ర చేస్తున్నాయి”అని కేటీఆర్ విమర్శించారు.

కాంగ్రెస్‌ది దండుపాళ్యం బ్యాచ్.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు.

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు.

దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

కేసీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు.. బీజేపీ, కాంగ్రెస్‌పై కేటీఆర్ ధ్వజం

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో మనం ఓవర్ కాన్ఫిడెంట్‌గా పోయాం. ఎక్కడా కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి చెప్పలేదు. ఈ రాష్ట్రానికి ఎంతో చేశాం కానీ.. ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయాం. 2014కు



పూర్వం మన బీళ్లకు గోదావరి, కృష్ణా నీళ్లు రాలేదు. 2014కు పూర్వం తెలంగాణ ప్రాంతం భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తుల్లో 14వ ర్యాంకులో ఉండేది. అదే కేసీఆర్ నాయకత్వంలో గోదావరి, కృష్ణాలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి.. నీళ్లను బీళ్లకు మళ్లించారు. 2014 నుంచి వ్యవసాయ ఉత్పత్తుల్లో నంబర్ వన్ స్థానానికి ఎదిగాం అని కేటీఆర్ తెలిపారు. గోదావరిలో సమృద్ధిగా ఎక్కడ నీళ్లు దొరకుతాయో అధ్యయనం చేసి, ఆలోచించి మేడిగడ్డ వద్ద ఏడాదంతా నీళ్లు ఉంటాయని.. అక్కడ నీళ్లు ఒడిసిపట్టాలని కేసీఆర్ నిర్ణయించారు. రోజుకు 2 టీఎంసీల నీటిని కొండపోచమ్మ సాగర్‌కు తీసుకొచ్చే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ లిఫ్ట్ ఎక్కడుందంటే మన తెలంగాణలో కాళేశ్వరం ఉంది. శివుడు భువి నుంచి దివికి నీళ్లు తీసుకొచ్చారని చెబుతారు కానీ కేసీఆర్ కింద నుంచి మీదకు నీళ్లు తీసుకొచ్చారు. 80 మీటర్ల నుంచి 600 మీటర్ల ఎత్తుకు నీళ్లను తీసుకొచ్చారు. సాగునీరు ఇవ్వడమే కాకుండా అన్ని గ్రామాలకు తాగునీరు ఇచ్చారు. సాగునీరు, తాగునీరు, ఇండస్ట్రీలకు నీరందించే విధంగా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులను నిర్మిస్తే ఇప్పుడు ఆయన మీద సీబీఐ కేసులు పెట్టేందుకు యత్నిస్తున్నారు. ఢిల్లీలో బీజేపీ, కాంగ్రెస్ కత్తులు దూస్తారు. రాహుల్ ఏమో సీబీఐ మోదీ జేబు సంస్థ అని అంటుంటే.. రేవంత్ రెడ్డేమో సీబీఐ గొప్ప సంస్థ అని అంటున్నారు. సీబీఐ, ఈడీ మీద కాంగ్రెస్ దుమ్మెత్తి పోస్తుంటే.. రేవంత్ మాత్రం వారికే అప్పగిస్తున్నాడు. ఇందతా రాజకీయ కుట్ర. తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయి. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

అగ్నిధార


## సంపాదకీయం

# గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా

దాదాభాయి నౌరోజీ కాంగ్రెస్ పార్టీకి వాస్తవానికి ప్రాతఃస్మరణీయులు. ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఆయన ఒకరు. మూడు పర్యాయాలు జాతీయ కాంగ్రెస్ వార్షిక సభలకు అధ్యక్షత వహించిన నాయకులు. నౌరోజీ జీవిత చరిత్ర 19 వ శతాబ్దంలో భారతీయ జాతీయవాదుల పోరాటాలను స్పష్టంగా తెలుపుతుంది. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందునుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తారు. నౌరోజీ, ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించారు. 1892 నుండి 1895 వరకు ఇంగ్లాండ్ చట్టసభ అయిన యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగారు. ఆయన ఆ పదవి పొందిన మొదటి ఆసియా వ్యక్తి. దాదాభాయ్ నౌరోజీ (సెప్టెంబర్ 4, 1825 – జూన్ 30, 1917) పార్సీ మతానికి చెందిన విద్యావేత్త, మేధావి, పత్తి వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకులు, బ్రిటీష్ చట్టసభ సభ్యుడైన తొలి ఆసియా ఖండ వాసి అయిన దాదాభాయ్ నౌరోజీ 1825 సెప్టెంబరు 4 న, బొంబాయిలో నవసారిలో ఒక పార్సీ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి పలన్ జీదోరోజి జొరాష్ట్రియన్ మత పురోహితులు. బరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల ఎలిఫెన్‌స్టోన్ ఇనిస్టిట్యూట్‌లో చదివారు. తరువాత అక్కడే ఆచార్య పదవిని పొందారు. మహిళలకు విద్యను ప్రోత్సహించ దానికి జరిగిన ప్రత్యేక తరగతులలో ఆయన బోధించారు. తన జొరాష్ట్రియన్ మతంలో సంస్కరణల కోసం ఆయన పాటు పడ్డారు. నౌరోజీ ఆలోచనలు, ఆర్థికశాస్త్రంపై ఆధారపడినవి. కామా అండ్ కో' అనే కంపెనీలో భాగస్వామి కావడానికి 1855 సంవత్సరంలో ఆయన లండన్ వెళ్లారు. ఆ కంపెనీ లివర్‌పూల్ లో బ్రిటన్‌లో స్థాపించబడిన మొదటి భారతీయ కంపెనీగా అవతరించింది. భారత స్థితి గతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పారు. నౌరోజీ ఇంగ్లాండ్‌లో లిబరల్ పార్టీలో చేరారు. మూడేళ్లలో దాదాభాయ్ రాజీనామా చేసి, తన సొంత వ్యాపార సంస్థ 'దాదాభాయ్ నౌరోజీ అండ్ కో.' ప్రాంభించారు. ఇంగ్లండ్‌లో భారతీయుడు స్థాపించిన తొలి వాణిజ్య సంస్థ అదే. 1865 నుండి 1866 వరకు, లండన్ విశ్వ విద్యాలయ కళాశాలలో గుజరాతీ భాషా ఉపాధ్యాయులుగా కూడా పనిచేశారు. 1865 లోనే, భారతీయ రాజకీయ, సామాజిక మరియు సాహిత్య సమస్యలు మరియు విషయాలను చర్చించి, ఇంగ్లాండ్ ఓటర్లకు అనుకూలంగా మార్చడం ఉద్దేశ్యంతో దాదాభాయ్ నౌరోజీ 'లండన్ ఇండియన్ సొసైటీ'ని స్థాపించారు. ఆయన 'ఈస్ట్ ఇండియా అసోసియేషన్' ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ యొక్క ప్రధాన సంస్థ, స్థాపన ప్రధాన ఉద్దేశం బ్రిటీష్ వారి ముందు భారతీయుల శక్తిని బలోపేతం చేయడం. 1874 లో బరోడా ఇన్స్టిట్యూట్ యొక్క మున్షి పోస్ట్ బాధ్యతను స్వీకరించారు. 1875 లో, అతను బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు అయ్యారు. నౌరోజీ 1886 లో మొదటిసారిగా బ్రిటిష్ పార్లమెంట్ పదవి కోసం పోటీ చేసి, ఓటమి పాలు కాగా, 1892 లో తన రెండవ ప్రయత్నంలో విజయం సాధించి, హౌస్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికైనారు. బ్రిటిష్ పార్లమెంటులో ఎన్నికైన మొదటి ఆసియా వ్యక్తిగా 1892 నుండి 1895 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా యునైటెడ్ కింగ్?డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగారు. బ్రిటిష్ పార్లమెంట్ లో భారత ఉప ఖండంలో వలస రాజ్యాల దోపిడీ సమస్యను మొదట లేవనెత్తారు. 1895 సంవత్సరానికి భారత వ్యయంపై రాయల్ కమిషన్ సభ్యులుగా కూడా నియమించ బడ్డారు. బరోడా మహారాజు శయాజీరావు గైక్వాడ్ కాలంలో సంస్థాన దివానుగా పని చేసారు. 1874 లో, ఆయన బరోడా ప్రధాన మంత్రి, 1885 నుండి 1888 వరకు ముంబై శాసన మండలి సభ్యుడయ్యారు. అలా ప్రజా జీవితంలో ప్రవేశించిన ఆయన "గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా" గా ప్రసిద్ధి గాంచారు. భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులు సురేంద్రనాథ్ బెనర్జీతో పాటు వ్యవస్థాపకుల్లో ఒకరు. 1886 లో నౌరోజీ దాని అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1893 లో లాహోరులో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశానికి రెండోసారి అధ్యక్షత వహించారు. 1906 లో జరిగిన కలకత్తా సమావేశానికి కూడా అధ్యక్షత వహించి మూడు సార్లు ఈ పదవి పొందిన తొలి నాయకులుగా అవతరించారు. దాదాబాయి నౌరోజీ పలు గ్రంథాలు రచించారు. ఆయన రాసిన పుస్తకం "పావర్టీ మరియు అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ తరలిస్తున్న నిధుల గురించి వివరించిన మొదటి పుస్తకం. అలాగే పార్సీల మర్యాదలు మరియు ఆచారాలు, యూరోపియన్ మరియు ఆసియాటిక్ జాతులు, భారత దేశానికి కావలసినవి మరియు సాధనాలు, భారత దేశంలో పేదరికం మరియు బ్రిటిష్ రహిత నియమం, పార్సీ మతం తదితర రచనలు చేశారు. ఆయన 30 జూన్ 1917 న మరణించారు. బ్రిటిష్ పార్లమెంటులో భారతీయుల కోసం వాదించిన, బ్రిటిష్ విధానాలను విమర్శించిన నిజమైన జాతీయ వాది దాదా భాయిని ప్రతి భారతీయుడు గుర్తెరగాల్సిన అవసరం ఉంది.

# సాటిలేని మేటి జ్యోతిశ్శాస్త్ర ఘనాపాఠి

కాలచక్రంతో పాటు గ్రహగతులనూ, జ్యోతిశ్శాస్త్రాన్నీ కూలంకషంగా అధ్యయనం చేసి అక్షరాలకూ, సంఖ్యలకూ బ్రహ్మముడులు వేస్తూ ఒక వ్యక్తి పేరులోంచి వారు పుట్టిన సమయాన్ని వెలికి తీసేందుకు తెలుగు భాషలోని అసంఖ్యాక గుణింతాలతో కూడిన ఒక నిర్దిష్ట సూత్రం రూపొందించి దాని ఆధారంగా జాతకాలను అధ్యయనం చేస్తూ జ్యోతి శ్శాస్త్రంలో ఓ వినూత్న ధోరణిని ప్రవేశపెట్టి ఆ శాస్త్రం విలువను ప్రపంచానికి అందిస్తూ ఎందరికో భవిష్యన్మార్గదర్శకం చేసింది ఒక ఆంధ్రుడేనే విషయం చాలా మందికి తెలియదు. అప్పటి వరకూ అనుసరిస్తున్న గణన పద్ధతిలో ఖచ్చితత్వం సరిగా లేక, లోప భూయిష్టమై, తప్పుల తడకలతో నడకలు సాగిస్తున్న ప్రపంచ కాలచక్ర గతులు సరిచేసే నిమిత్తం 45 బి.సి నుంచి 5,555 ఎ.డి వరకూ ఆంగ్ల క్యాలెండర్‌ను సరిదిద్ది సరికొత్త భమిడిపాటి కేలెండర్‌ను రూపొందించిన మేటి విజ్ఞానవేత్త మన తెలుగుబిడ్డ కావడం అది నిజంగా గర్వకారణ అంశం కాక మరేమిటి? సూర్యుని చుట్టూ భూమి చేసే భ్రమణానికి పట్టే సమయం 365.25 రోజులంటూ ప్రపంచం అప్పటి వరకూ నమ్ముతున్న సూత్రాలను తిరగరాసి, ఈ భ్రమణానికి 365.2422 రోజులు పడుతుందంటూ గణిత సూత్రాల ఆధారంగా ఖచ్చితంగా నిరూపించి నిర్ధారించిన మహా శాస్త్రవేత్త, సాటిలేని జ్యోతిశ్శాస్త్ర మేటి ఘనా పాటి భమిడిపాటి రాధాకృష్ణ. భాషా వ్యాకరణ, ఖగోళ, గణితశాస్త్ర సూత్రాలతో అనుసంధానమై నిర్దిష్ట ఫలితాలను నిక్కచ్చిగా అందించే విజ్ఞాన గని అని నిరూపించి, తన వాస్తవిక దృక్పథాన్ని నిరూపించు కున్న వ్యక్తిత్వం ఆయన సొంతం. రాధాకృష్ణ వ్యాకరణ, ఖగోళ, గణిత శాస్త్రాలను అనుసంధానించి అధ్యయనం చేయడం ద్వారా జ్యోతిశ్శాస్త్ర మూలాలను మర్ధించి అసామాన్య జ్యోతిశ్శాస్త్రవేత్తగా ప్రశంసా పాత్రులైనారు. జ్యోతిశ్శాస్త్రంలో పూర్వం నుంచీ ఉన్న ఆ శాస్త్ర గ్రంథాలైన సారావళి, బృహజ్జాతకం, పరాశర గ్రంథం, జాతక మార్తాండ, జాతక సర్వస్వం, జాతక చంద్రిక, కేరళీయం ఇత్యాది గ్రంథాల్లో నిర్దిష్ట అంశంపై పరస్పర విరుద్ధమైన ఫలితాలు పేర్కొనబడడం రాధాకృష్ణ గమనించారు. అనంతరం వాస్తవిక దక్పథంతో ఈ శాస్త్ర గ్రంథాల నిగ్గు తేల్చేందుకు 40 ఏళ్ల పైబడిన వారికి చెందిన 2,600 జాతకాలు, 72 మంది కవలల జాతకాలు సేకరించి పరిశోధించారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇంగ్లీషు



Radhakrishna Bhamidipati

కాలెండర్‌లో తప్పు ఉందని రుజువు చేసి, దానిని సరి చేసుకొనే విధానాన్ని సూచిస్తూ 1990లో "ది భమిడిపాటి కేలెండర్"ను ఆంగ్లంలో పుస్తక రూపంలో ప్రచురించారు. జపాన్, లండన్ లాంటి విదేశాల్లో ఈ క్యాలెండర్ విడుదలై, విక్రయించ బడి సంచలనం సష్టించింది. ప్రపంచంలో ఇటువంటి ప్రయత్నం ఇదే తొలిసారి కాగా అయన అపూర్వ కృషి... విజ్ఞులు, విమర్శకుల మన్ననలందుకుంది. ఇది ఆంధ్రులందరికీ గర్వకారణం. తన మరణాన్ని సూచించేలా అన్యాపదేశంగా సెప్టెంబర్ 4వ తేదీన ఈ లోకాన్ని వదులుతానని ముందుగానే తన డైరీలో రాసుకున్న రాధాకృష్ణ రాతలు ఆయన నుదుటి మీద గీతలేనన్న వాస్తవాన్ని ఎవరూ ఊహించ లేకపోవడం గమనార్హం. భమిడిపాటి రాధాకృష్ణ 24-11-1929 వ తేదీన రాజమండ్రిలో జన్మించారు. అక్కడే శ్రీ వీరేశలింగం ఉన్నత పాఠశాల లోను, తరువాత రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలోను విద్యాభ్యాసం చేసి, 1949లో బీ.ఎస్సీ పట్టభద్రు లయ్యారు. తండ్రి శ్రీ కామేశ్వరరావు ఖ్యాతిగాంచిన హాస్య రచయిత కాగా... ఆయన రచనాభినివేశాన్ని తన జీన్స్‌లోనూ జీర్ణించుకున్నారు రాధాకృష్ణ. భమిడిపాటి రాధాకృష్ణ (నవంబరు 24, 1929 – సెప్టెంబరు 4, 2007) లబ్ధ ప్రతిష్టులైన నాటక, సినీ కథా రచయిత, జ్యోతిష శాస్త్ర పండితుడు, సంఖ్యాశాస్త్ర నిపుణుడు. అయన హస్య రచయిత. "హాస్య బ్రహ్మ" భమిడిపాటి కామేశ్వరరావు కుమారుడు. రాధాకృష్ణ బహుముఖ ప్రజ్ఞశాలి. ఆయన మొదటి రచన భజంత్రీలు నాటిక. దీన్ని మొదటిసారిగా 25-2-1950 వ తేదీన రాజమండ్రిలో ఆర్ట్స్ కాలేజి పూర్వ విద్యార్థి వార్షికోత్సవ సందర్భంలో ప్రదర్శించారు. అయన 3 నాటకాలు, 6 నాటికలు రచించగా ప్రతీ ఒక్కటీ వెయ్యి ప్రదర్శనలకి పైగా ప్రదర్శింపబడి నాటకరంగ ఖ్యాతిని ఇనుమడింప చేశాయి. అవి కన్నడ, తమిళ, హిందీ భాషల్లోకి అనువాదం అయినాయి. "ఇదేమిటి, కీర్తిశేషులు, మన స్తత్వాలు, భజంత్రీలు, దంత వేదాంతం" వంటి నాటికలు, నాటకాలు వ్రాశారు. రావుగోపాల రావు 'కీర్తిశేషులు' లోని ఒక పాత్ర ధరించడం ద్వారా గుర్తింపు తెచ్చుకుని సినీ పరిశ్రమలోనూ అడుగు పెట్టాడు. 28-1-1952న రాజమండ్రిలో జరిగిన సన్మాన సభలో, ఆ సభకి అధ్యక్షత వహించిన అక్కినేని నాగేశ్వర రావు ఆధ్వర్యాన, రాధాకృష్ణకు "దృశ్య కావ్య ధురీణ" అనే గౌరవ పురస్కారం జరిపారు. నిర్మాత దుక్కిపాటి మధుసూదన రావు ప్రోద్బలంతో సినీ రంగంలోకి ప్రవేశించి 150 సినిమాలకు కథలందించారు. ఇందులో కె.విశ్వనాథ్ తొలి చిత్రమైన "ఆత్మగౌరవం" కూడా ఉంది. బ్రహ్మచారి, కథానాయకుడు, కీర్తిశేషులు, మరపురాని కథ, విచిత్ర కుటుంబం, పల్లెటూరి బావ, ఎదురులేని మనిషి, గోవుల గోపన్న, సీతారామ కళ్యాణం, నారీనారీ నడుమ మురారి, కాలేజీ బుల్లోడు వంటి వాటితో సహా తెలుగు పలు చిత్రాలకు కథలు వ్రాశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ లకు ఆయన సన్నిహితులు. 1994 తర్వాత క్రమంగా ఆయన సినిమా రంగానికి దూరమయ్యారు. తనకు ఎంతో ఇష్టమైన గణిత రంగంపై మక్కువ చూపారు. భమిడిపాటి రాధాకృష్ణ క్యాలెండర్ పేరిట క్రీస్తుపూర్వం 45 నుంచి క్రీస్తుశకం 5555 వరకు అంటే ఆరు వేల సంవత్సరాల క్యాలెండర్ రూపొందించారు. జ్యోతిష రంగంలో కూడా ఆయనకు పట్టు ఉంది. సంఖ్యాశాస్త్ర పరంగానే కాకుండా చిన్నారుల నామకరణ సమయంలో బియ్యంలో రాసే అక్షరాలను బట్టి కూడా ఆయన జాతకాలు చెబుతారనే పేరు సంపాదించు కున్నారు. ఆయన 79 సంవత్సరాల వయస్సులో రాజమండ్రిలో మరణించారు.

# నిజాం నిరంకుశంపై ఓరుగల్లు అంకుశం
# ఉమ్మడి జిల్లాలో అడుగడుగునా ఉద్యమ ఆనవాళ్ళు

వరంగల్ ఉమ్మడి జిల్లా అంటే పోరాటాల పురిటిగడ్డ. నాడు నిజాం పాలనకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా రణం పల్లెలున్నాయి. ఆ పోరులో ఎంతో మంది బలయ్యారు. ఉమ్మడి జిల్లాలోని ఖిలావరంగల్ కోట కడవెండి మొదలు.. దేవురుప్పుల, విస్నూరు, పెరుమాండ్ల సంకోస, పరకాల, మొగుళ్లపల్లి, నెల్లికుదురు, కొంకపాక, బయ్యారం గార్ల, బైరాన్ పల్లి ఇలా ఏ ఊరి చరిత్ర చూసినా అప్పటి నిజాం రజాకారుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన దశ్యాలే కనిపిస్తుంటాయి. ఏ గ్రామాన్ని కదిలించిన పోరాట యోధుల వీరత్వం అడుగడుగునా పలకరిస్తుంటాయి. ఆ ఉద్యమ చరిత్ర కలిగిన గ్రామాల్లో నేటికీ నాటి చెరగని జ్ఞాపకాలే తప్ప ఆనవాళ్లు లేవు. ఆ వీరులను స్మరించుకునేందుకు వారి జ్ఞాపకాలకు ఓ రూపాన్ని తీసుకొచ్చేందుకు పాలకులు, దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందనేది వారి వారసుల ఆవేదన. రజాకారులను మురికించిన "పోరు" గల్లు 77 సంవత్సరాలకు పూర్వం నాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంత ప్రజల పరిస్థితి ఆనాటి పెద్దల ద్వారా తెలుసుకుంటే శరీరం గుగురు పొడుస్తుంది. ఈ సాయుధ రజాకారులు సాగించిన దురంతాలు, దోపిడీలు, గృహ దనాలు, స్త్రీల మానభంగాలు, యువకులను తుపాకులతో కాల్చి చంపడాలు వీరికి నిత్య కృత్యాలైనవి. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఏర్పడిన స్టేట్ కాంగ్రెస్ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సత్య గ్రహాల ద్వారా నిరసన ప్రకటించి తెరసాల పాలయ్యారు. మరికొందరు కాంగ్రెస్ నాయకులు నిజం స్టేట్ బోర్డర్ దాటిపోయి క్యాంపులు నిర్వహించి సాయుధ పోరాటాలతో నిజాం ఆస్తులకు నష్టం కలిగించే కార్యక్రమాలు చేపట్టారు. వీరిలో సర్దార్ జమలాపురం కేశవరావు, టి. హయగ్రీవ చారి, బొమ్మగంటి సత్యనారాయణ పాత్ర గణనీయమైనది. నిజం వ్యతిరేకతను ప్రదర్శించిన ఆర్య సమాజం పాత్ర ప్రశంసించ దగినది. అందులో నారాయణరావు పవర్ (వరంగల్), జగదీష్ ఆర్య (హైదరాబాద్), గండయ్య (రంగారెడ్డి జిల్లా) అగ్ర గన్యులు. నిజాం కారు వెళుతున్న దారిలో కాపుకాసి బాంబులు వేసినారు. కానీ ఈ ప్రయత్నం విఫలమవడంతో ఈ ముగ్గురిని అక్కడికక్కడే రాజ ద్రోహం నేరం కింద నిర్బంధించి చెరసాలకు పంపించారు. 1946లో కమ్యూనిస్టు పార్టీని, ఆంధ్ర మహాసభను నిజాం ప్రభుత్వం నిషేధించింది. దీంతో కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం చేపట్టింది. కమ్యూనిస్టు పోరాటం ఒక దిక్కు స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహం మరో దిక్కు. ఆర్య సమాజం ప్రజలలో స్వాతంత్ర్య పిపాసను ప్రజల్చడం ఇవన్నీ కలిసి నిజం పాలకులకు దడ పుట్టించింది. దీంతో నిజాం పోలీసుల సాయుధ రజాకార్ల హింసకాండ పెరిగిపోయింది. దీనికి ప్రతీకారంగా ఊరూరా సాయుధ దళాలు ఏర్పడ్డాయి. స్త్రీలు సైతం రోకలిబండలతో, కారంపొడితో తమ పాత్ర నిర్వహించారు. కమ్యూనిస్టులను నిషేధించటంతో సాహిద దళాలు అజ్ఞాతంలోకి వెళ్లి పోవడంతో గ్రామాలలో ముసలివారు, పిల్లలు, స్త్రీలు మాత్రమే మిగిలిపోయారు. సాయుధ దళాల ఆచూకీ తెలుపుమంటూ నిజాం పోలీసులు స్త్రీలను అనేక అత్యాచారాలకు గురి చేశారు. పోలీసులను ఎదిరించే వారు లేక రజాకారుల ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. వరంగల్ జిల్లాలోని చేర్యాల ప్రాంతంలోని మద్దూరు, ముస్త్యాలా, నిర్మల్, సలాక్ పూర్, వర్ధన్నపేట నియోజకవర్గంలో చౌటపల్లి, అన్నారం, కొండాపురం, కొలన్ పల్లి వందలాది గ్రామాలలో రజాకారుల దొరల భూస్వాముల చేతుల్లో సర్వం కోల్పోయిన మహిళలందరూ ఉన్నారు. వరంగల్ జిల్లా విసునూరు గ్రామానికి చెందిన దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలు చెప్పవలసినవి కావు. అతనిని ఎదిరించిన వారి నిందరినో తన గుండాల ద్వారా హతమార్చినవాడు. విసునూరు గ్రామానికి చెందిన దొడ్డి కొమరయ్యను చంపించినాడు. పాలకుర్తికి చెందిన అయిలమ్మ, వెంపటి గ్రామానికి చెందిన చంద్రమ్మలను దేశ్ ముక్ నానా ఇబ్బందులకు గురి చేసినాడు. ఈ దేశ్ ముక్ కొడుకు బాబు రెడ్డి తన కంట్లో పడిన ఏ స్త్రీని వదిలిపెట్టలేదు. ఎందరో స్త్రీలను మానభంగాలకు గురిచేశాడు. ఈ బాపురెడ్డి లాంటి దొరలు వారి దాపదారులు హైదరాబాద్ సంస్థాన ప్రజలను హింసలకు గురి చేసినారు. వరంగల్లోని ఖిలా వరంగల్ లో రజాకార్ల నాయకుడు లకిడి మాస్టర్ నాయకత్వంలో రజాకార్లు చేస్తున్న దౌర్జన్యానికి ఎదురు నిలిచిన బత్తిని మొగిలయ్య పై సాయుధ రజాకార్ల దాడి చేయగా ఒంటరిగా పోరాడి అమరుడైనాడు. 1946 లో ఆయన హత్యకు ప్రతీకారంగా వరంగల్ నగరంలోని చైతన్యవంతులైన యువకులు ఇటికాల మధుసూదన్ రావు నాయకత్వంలో చెరుకు కాంతయ్య, భూపతి కృష్ణమూర్తి, మాచర్ల లింగయ్య, ఆరెల్లి బుచ్చయ్య, ఆడలా సత్యనారాయణ మొదలగువారు రజాకారుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. జలియన్వాలా బాగ్ లాంటి దంతాలు తెలంగాణ ప్రాంతంలో అనేకం జరిగినవి. పరకాల, బైరాన్ పల్లి గ్రామాలలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా సాయుధ పోలీసులు, రజాకార్లు ప్రవేశించి నిరాయుధులైన ప్రజలపై తుపాకీ కాల్పులు జరిపి సుమారు 100 మందిని పొట్టన పెట్టుకున్నారు. చౌటపల్లి లో 14 మంది అమాయక యువకులను కమ్యూనిస్టులని కట్టేసి కాల్చి చంపినారు. ఇలాంటి ఉదంతాలు హైదరాబాద్ సంస్థానంలో కోకొల్లలు. 1947 జులై 4 దొడ్డి కొమురయ్య త్యాగఫలం జనగామ తాలూకా దేవరుప్పులలోని కడవెండి కి చెందిన 18 ఏళ్ల యువకుడు దొడ్డి కొమరయ్య వీర మరణం చరిత్రగా నిలిచింది. రజాకార్లు పెరమరెడ్డి మోహన్ రెడ్డిని చంపాలని నిర్ణయించుకుని ఇళ్లపై రాళ్లు వేశారు. మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు కర్రలతో నాలువేస్తున్న స్థలం వద్దకు బయలుదేరారు. ఆ దాడి వార్త ఊరంతా విస్తరించింది. ఇంట్లో భోజనం చేస్తున్నా దొడ్డి కొమరయ్య వెంటనే బయలుదేరి ఊరేగింపులో చేరారు. రజాకార్లు జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందారు. ఆయన మరణం ఎంతో మందిని కలిచింది. ప్రస్తుత పరిస్థితి కడవెండిలో దొడ్డి కొమరయ్యకు సంబంధించి స్థూపం ఉంది. దేవురుకులలోను పదిమంది పేర్లతోనూ స్తూపం ఏర్పాటు చేశారు. 1947 సెప్టెంబర్ 2 పోరాటయోధుల గుర్తు అమర ద్వామం పరకాల లోని విశాల మైదానంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడానికి వేలాదిగా వివిధ గ్రామాల ప్రజలు చేరుకున్నారు. ఆ ప్రజలను చూసిన అప్పటి తాసిల్దార్ (ఎమ్మార్వో) నిజాం సిపాయిలకు ఖజానా కొల్లగొట్టడానికి వస్తున్నారనే సమాచారం అందించారు. దాంతో అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ జియా ఉల్లా కాల్పులు జరపడంతో క్షణాల్లో ఆ ప్రాంతం మరు భూమిగా మారింది. ఈ సంఘటనలో ఒకే చోట 13 మంది పోరాటయోధులు మృతి చెందారు. అమరుల జ్ఞాపకార్థం అక్కడ అమర ధామాన్ని మాజీ కేంద్రమంత్రి సిహెచ్ విద్యాసాగర్ రావు ఏర్పాటు చేశారు. దీనిని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి అమరధామం పక్కనే పిల్లల పార్కు ఉంటుంది. దీనిని అభివృద్ధి చేయాలి. 1947 సెప్టెంబర్ 12 చెట్టుకు కట్టేసి ముగ్గురిని కాల్చి చంపారు. భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, లక్ష్మీపురం, రంగాపురం గ్రామాలకు చెందిన పోలీస్ పటేల్ అమరుద్దీన్ ఆగడాలను భరించ లేని రంగాపురానికి చెందిన సూర్యని సీతారామారావు, వల్లూరి బుచ్చి రామారావు, పైడిపల్లి గ్రామానికి చెందిన మనోహర్ రెడ్డి కలిసి అమరుద్దీన్ ను హత్య చేశారు. దానికి ప్రతీకారంగా రజాకారులు ఆ ఊరిపై దాడి చేశారు. ఆ ముగ్గురి ఆచూకీ చెప్పాలంటూ ప్రజలను చిత్రవధ చేశారు. ఎదురు తిరిగిన వర్ధిల్లు వీరయ్య, ఆకుతోట మల్లయ్య, ఎండి రాజ్ మహమ్మద్ ను చెట్టుకు కట్టేసి తుపాకితో కాల్చి చంపారు. ఇప్పటికీ మీరు పేర్లు పరకాలలో నిర్మించిన అమరధామం శిలాఫలకంలో ఉన్నాయి. ఆ గ్రామాల వారి ఆనవాళ్లు ఆనాటి గుర్తులు ఏమీ లేవు. 1948 జనవరి 5 దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఒక్కటై బయ్యారం మండల ప్రజలు పోరాటం చేశారు. బండ్లకుంట ప్రాంతంలో నిజాం రాక్షస నూకల తుపాకీ గుండ్లకు బయ్యారం, బండ్లకుంట, కట్టుగూడెం, జిగ్న తండా, బాలాజీ పేటకు చెందిన 20 మంది బలయ్యారు. ఒకే చితిపై వారిని దహనం చేశారు. అమృత్వానికి ప్రత్యేకగా బయ్యారంలో 1969 ఏప్రిల్ 1న వారి పేర్లతో తెలంగాణలోనే తొలి అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది శిధిలావస్థకు చేరుకుంది. బయ్యారంలో స్మృతి వనం ఏర్పాటు చేసి వారి పేర్లతో రాతి స్తూపం ఏర్పాటు చేసేందుకు పాలకులు, దాతలు ముందుకు రావాలి. 1948 మార్చి 15 సామూహిక దహనం చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో కొంకపాక, చౌటపల్లి గ్రామాల్లో రజాకారులు చేసిన హత్యోదంతం నేటికీ మర్చిపోని ఘటన. కొంకపాక గ్రామంలో 15 మంది పక్కనే ఉన్న చౌటుపల్లి గ్రామంలో 32 మందిని దారుణంగా కత్తులతో పొడిచి చంపారు. మృతదేహాలను ఒకచోట వేసి గుర్రాలతో తొక్కించి సామూహిక దహనం చేశారు. కొంకపాక గ్రామంలో శాతని రంగయ్య, అల్వార్ తిరుపతయ్య, రాయబారి లక్ష్మీపతి, పిల్లమర్రి వెంకటేశం, జంగా శంకరయ్య, బోయినపల్లి ఎల్లయ్య, వెంకట్రామయ్య, పాకాల రామయ్య, ఎర్రం శెట్టి మల్లయ్య, రాచూరి దూడయ్య లు అమరులయ్యారు. కొంకపాకలో అమరుల పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది స్థానికులు నివాళులు అర్పిస్తున్నారు. చౌటపల్లి లో ఇంకా నిర్మించలేదు. ఈ రెండు గ్రామాల్లో పోరాట యోధుల సుందరకార్థం స్మృతి వనం ఏర్పాటు చేయాలి. వారి పేర్లతో ప్రాక్టీస్ స్తూపం ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలి. 1948 సెప్టెంబర్ 2 నిచివేత ఉన్నచోట ఉద్యమం గుర్తుకొస్తుందని చెప్పడానికి పెరుమాండ్ల సంకీస గ్రామం ఉదాహరణ ప్రజలను చైతన్యపరచడంలో స్థానికుడైన తుమ్మ శేషయ్య దళనాయకుడిగా కీలకపాత్ర పోషించేవారు. ఆయన నేతృత్వంలోని దళాలేవి సమీపంలో లేకపోవడంతో రజాకారులు గ్రామాన్ని చుట్టుముట్టి నిరాయుదులైన గ్రామస్తులను నిర్బంధించారు. కొందరు యువకులను సమీపంలోని బందెలదొడ్డి వరకు తీసుకెళ్లి ఒంటి కాలిపై నిలబెట్టి తుపాకులతో కాల్చారు. కొందరు అక్కడికక్కడే మరణించగా మరికొందరు గాయపడ్డారు. వీరిని కూడా అక్కడొక గడ్డివాము పైకి విసిరి నిప్పంటించారు. ఈ ఘటనలో నాడు 16 మంది ప్రాణాలు కోల్పోయారు. 1994 మే 19న ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపం తప్ప ఎలాంటి ఆనవాళ్లు లేవు. 16 మంది అమరవీరుల జ్ఞాపకంగా దాతలు స్పందించి వారి స్మృతి వనం నిర్మించాలి. భవిష్యత్తు తరాలు ఈ యోధులను స్మరించుకుంటారు. డోర్నకల్ తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కొమురయ్యతో పాటు ఊరేగింపులో పాల్గొన్న వాలంటీర్లు జంపాల లింగయ్య, వేష పల్లి కొండయ్య, పైళ్ల యాదగిరి, లాల్లమారెడ్డి కొండల్ రెడ్డి పాలకుర్తిలో విసునూరు దేశ్మక్ కు వ్యతిరేకంగా 1932 నుంచి 1942 వరకు పోరాడి అమరుడైన యువకుడు బందగి ఉమ్మడి జిల్లాలో అడుగడుగునా ఉద్యమ ఆనవాళ్లు.

**కొలనుపాక కుమారస్వామి 996370669 వరంగల్.**

# సింగల్ విండో డైరెక్టర్ మరణం గ్రామ రైతులకు తీరని లోటు

## వెంకట్ రెడ్డి కి నివాళులు అర్పించిన డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ సింగల్ విండో డైరెక్టర్ శ్రీపాతి వెంకట్ రెడ్డి మృతి ముద్విన్ రైతులతో పాటు ఆమనగల్ సింగల్ విండో పాలకవర్గానికి తీరనిలోటని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం ఆమనగల్ సింగల్ విండో పాలకవర్గం తో కలిసి ముద్విన్ గ్రామంలో పిఎసిఎస్ గోదాం ముందు అనారోగ్యంతో మృతి చెందిన తోటి డైరెక్టర్ శ్రీపాతి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ఆమనగల్లు పిఎసిఎస్ పరంగా ముదివెన్ రైతులకు కావాల్సిన యూరియా రుణాలతో పాటు ప్రతి ఒక్కటి ముందుగా ముద్విన్ గ్రామానికి రావాలని పట్టుబట్టి తీసుకెళ్లే వెంకటరెడ్డి ఇక లేరనే వార్త జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. అనంతరం ఆయన అంత్యక్రియలో పాల్గొని కుటుంబ సభ్యులకు భరోసా ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, సభ్యులు బేలి వెంకటయ్య, సేవియా నాయక్, చేగురి వెంకటేష్, అంతి రెడ్డి, దోల్యా నాయక్, జంగమ్మ రమేష్, సీఈఓ దేవేందర్, సిబ్బంది పద్మాకర్ రెడ్డి, అల్లాజీ, ముద్విన్, చరికొండ మాజీ సర్పంచ్ యాదయ్య, లాల్కోట నరసింహా గౌడ్, ఉపసర్పంచ్ వినోద్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రాజు, పుట్టి శ్రీను, జంగిలయ్య, సతీష్, శ్రీనివాస్, గోపాల్, నల్లచెరువు కృష్ణారెడ్డి, సరికొండ జంగయ్య గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఉప్పల వెంకటేష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బి ఆర్ ఎస్ పార్టీ కోసం పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భీమయ్య గౌడ్, బలగం కేశవులు,కంఠం రవి, మట్ట స్వామి గౌడ్, తిరుపతయ్య, యాదయ్య, చంద్రయ్య,బాల్ చెన్నయ్య తిరుపతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పురుగుల లాలయ్య పెద్దమ్మ పురుగుల ముత్యాలమ్మ మరణించడం జరిగింది స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతురాలి కుటుంబానికి సాను భూతి తెలుపుతూ వారి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజిత ఆనంద్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, కొండల్ రమేష్, జంగయ్య గొడుగు యాదయ్యలు బుర్ర కృష్ణయ్య ఉన్నారు

## హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజెపి సీనియర్ నాయకుడు నేత తల్లోజు ఆచారి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఒక్కరోజు రీలే దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి నేత ఆచారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే 6 గ్యారంటీ లను అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చారు అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గా ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డి, గంగాధర్, రాఘవేందర్ గౌడ్, అభిలాష్, పట్టణ అధ్యక్షుడు బాబీ, శేఖర్ రెడ్డి,నరసింహ,సురేందర్,తది తరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం పైన నిరసన చేయాలి

**మాడుగుల మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడుగుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి, కేంద్రంలో అధికారం కి వచ్చి 12 సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు, ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటు చేయలేక, కేవలం ఓట్ల సందర్భంగా హిందూ ముస్లింల సెంటిమెంటు రాజేస్తూ ఓట్లు అడుగుతారు. ప్రధాని మోడీ కింది స్థాయి వర్గాలు అభివృద్ధి దిశలో వెళ్లే ఆలోచనలు ఎన్నడైనా చేశాడా, ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు వేస్తానన్న మోడీ, విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొస్తానన్న మోడీ, 12 సంవత్సరాలుగా ఎందుకు తేలేదు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 20 నెలలు మాత్రమే అయింది, అప్పుడే ఏది ఇవ్వలేదు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయలేదు అంటున్నారు.బిజెపి నాయకులు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళకు కనిపించడం లేదా, గతంలో 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకున్నా మాట్లాడని బిజెపి నాయకులు, నాడు మౌనంగా ఎందుకు కూర్చున్నారు, నేడు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని చేస్తుంది, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని రైతులకు సంవత్సరానికి 12000, ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం మరెన్నో పథకాలు అమలు చేస్తున్నాము. స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కొరకు నిరసనలు చేపట్టిన బిజెపి, రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు ప్రజలకు బిజెపి నాయకులు సమాధానం చెప్పాలి.ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు తన మనుగడ కోసమే బిజెపి చేస్తున్న నిరసనలు ప్రజలు పెద్దగా పట్టించుకోరు, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తెలంగాణలో మరో పార్టీకి అవకాశం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అని ఆయన అన్నారు.

## పాలమూరులో యూరియాకు దిక్కులేదు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** పాలమూరులో రైతులు యూరియాకు దిక్కు లేక రాత్రింబవళ్లు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. పాలమూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి సీఎం అయినా, రైతులకు ఎలాంటి ఉపశమనం లేకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. యూరియా కొరత లేదని, రోడ్లపైకి వచ్చిన వారు రైతులు కాదని, సమస్యను పెద్దది చేస్తూ చూపిస్తున్నారని మంత్రి, సీఎం చేసిన వ్యాఖ్యలు వారి నిర్లక్ష్యం, చిత్తశుద్ధికి నిదర్శనమని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ అడ్డుకున్న గతాన్ని గుర్తుచేసిన ఆయన, 90 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టును రెండు సంవత్సరాలుగా పెండింగులో పెట్టి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. "కొడంగల్ ఎత్తిపోతల కోసం వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. పాలమూరుకు సంబంధించిన అభివృద్ధి పనులపై మాత్రం పట్టించుకోవడం లేదు" అని అన్నారు. కేసీఆర్ హయాంలో పాలమూరులో మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలు, రోడ్లు, తాగునీరు, సాగునీరు, పారిశుధ్య పనులు, గ్రామాల నుండి జిల్లాల వరకు రహదారులు నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. "కేసీఆర్ పాలనలో పాలమూరు ఎన్నో అడుగులు ముందుకు వేసింది. రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం ఒక్క రూపాయి నిధులు, ఒక్క కొత్త కళాశాల కూడా రాలేదు" అని నిరంజన్ రెడ్డి విమర్శించారు. కృష్ణా నీళ్లను ఆంధ్రప్రదేశ్ ఎత్తుకెళ్తున్నది కాంగ్రెస్ వైఫల్యమేనని, తెలంగాణ ఆకాంక్షలు, స్వాభిమానం అంటే ఏమిటో రేవంత్ రెడ్డికి అర్థం కాలేదని ఆయన విమర్శించారు. "రేవంత్ రెడ్డి నిజంగా చిత్తశుద్ధి కలిగి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి" అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** యువత స్వయంకృషితో ఎదగాలని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని కడ్తాల్ గ్రామంలో శారద చందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ టీ స్టాల్ ను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా శారద చందర్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయకులు పాండు లక్ పతి రామచందర్ హరియా శ్రీను లక్ష్మణ్ కోటియా మహేష్ నరేష్ మల్లేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవ అభినందనీయం



**అగ్నిధారన్యూస్ శంకరపట్నం సెప్టెంబర్3** టి షర్ట్స్ వితరణ కార్యక్రమంలో అడ్వొకేట్ హరికృష్ణ గౌడ్ శంకరపట్నం మండలం ఏరడపల్లి గ్రామంలో మరియు ఎంపీపీఎస్ స్కూల్ పాఠశాల విద్యార్థులకు సుమారు 50000 స్వంత ఖర్చుతో టీ షర్ట్స్ వితరణ చేసిన జంగిలి పరశురాములు, ఈ యొక్క కార్య క్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ అతని సామాజిక సేవ దృక్పథం అమోఘమని విద్యార్థులు ఉత్తమ నైపుణ్యాలు నెలకొల్పినపుడు స్వచ్ఛతంగా పలువురు గ్రామస్తులు విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి సంసిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు భవిష్యతులో విద్యార్థులకు అన్ని రకాలుగా అందుబాటులో ఉంటామని పరశురాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ భూంరెడ్డి శ్రీధర్ ,సోషల్ యాక్టివిస్ట్ బొంగోని అభిలాష్ గౌడ్,నాయకులు రవీందర్ రెడ్డి ,జినుక చేయరాలు కల్వకుంట్ల రమేష్ రావు,ఉప్పరి రమేష్,జంగిలి లింగమూర్తి గ్రామస్థులు పాల్గొన్నారు.

## పరామర్శ



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు మేడ తిరుపతి మేన అల్లుడు, చీటి వినోద్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్ వారితోపాటు కాంగ్రెస్ నాయకులు దాసరి గట్టయ్య, సయ్యద్ ఇక్బాల్, మల్యాల తిరుపతి,గడప కృష్ణమూర్తి,ముస్తక్ హైమద్, అనవేణి లష్మిరాజాం, బోనాల సత్యం చాట్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు

## నియామక పత్రాలను అందజేయనున్న ముఖ్యమంత్రి




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రభుత్వం ఇటీవల కాలంలో నిర్వహించిన గ్రామ పాలన ఆఫీసర్స్ ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణులైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 5న నియామక పత్రాలను హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదగా అందజేసేందుకు జిల్లాలో ఉత్తీర్ణత సాధించిన లబ్ధిదారుల నియమక పత్రాలు ఇచ్చేందుకు సన్నహక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సిసిఎల్ ఉన్నతాధికారి లోకేష్ కుమార్ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని గ్రామ పాలన ఆఫీసర్స్ ఉత్తర్వుల నివేదిక పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 15 మండల పరిధిలో ఉన్న 228 గ్రామపంచాయతీల్లో 133 క్లస్టర్ ఉండగా అందులో 135 మంది ఎగ్జామ్స్ రాయగా... 109 మంది అభ్యర్థుల అర్హుల జాబితాను అధికారులు తయారు చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ పాలన ఆఫీసర్స్ లుగా 81 మంది కి నియామక పత్రాలను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. అర్హులైన లబ్ధిదారులను హైదరాబాదుకు తీసుకెళ్ళేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పలువురు పాల్గొన్నారు.


## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**బిజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ మాయని రాజశేఖర్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో బీజేపి నేత తల్లోజు ఆచారి పిలుపు మేరకు బి జే వై ఎం అసెంబ్లీ కన్వీనర్ మయిని రాజశేఖర్ ఆధ్వర్యంలో ఒక్క రోజు రిలే దీక్షలు నిర్వహించడం జరిగింది. దీక్షకు ముఖ్య అతిథిగా బి జే పి ఓబిసి జిల్ల అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకై బీజేపీ నిరసన దీక్షకాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలను నిరసిస్తూ .ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చాలని వృద్ధాప్య వితంతు. వికలాంగుల పింఛన్లు అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్ గౌడ్, మార్చాల 53వ. బూత్ అధ్యక్షులు కంకల బాలమల్లయ్య. 54వ బూత్ కసిరెడ్డి రామిరెడ్డి. 55 వ బూత్ శ్రీశైలం. గ్రామ బిజెపి సీనియర్ నాయకులు జంపల్లి జంగయ్య రామకృష్ణారెడ్డి జంపల్లి యాదయ్య జంపల్లి వెంకటయ్య కంకల పరమేష్ డొక్క లక్ష్మయ్య బి జె వై ఎం యువ నాయకులు అమ్రబాద్ సాయి చరణ్ నకినమోని శ్రీకాంత్ సాయి గౌడ్ సాయిరాం జహంగీర్ తది తరులు పాల్గొన్నారు.

# గణపతి కి ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ గ్రామంలో వివిధ కుల సంఘాలు మరియు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ మండపాలను గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి స్థానిక నేతలతో కలిసి మంగళవారం సందర్శించారు. మండపాలలో ఏర్పాటు చేసిన మహాగణపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా వివిధ మండపాల దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి దగ్గర అన్నదానం నిర్వహించిన మాలె శ్రీను గౌడ్, మాలె శేఖర్ గౌడ్ లను, స్కై బ్లూ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర అన్నదానం నిర్వహించిన చెన్నమోని వర్ష శేఖర్ దంపతులను, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శివాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నిర్వాహకులను అభినందించారు. గణేశ నవరాత్రుల సందర్భంగా గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. ఇది భక్తి, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. యువత భవిష్యత్తులో ఇలానే సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సీఐ సిహెచ్ గంగాధర్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు మాలే మల్లేష్ గౌడ్, మూడ అశోక్, నాయకులు చేగురి రాములు, మూడ బాలరాజ్, ఎల్గ మౌని సత్యం, క్యామ వెంకటేష్, కార్తీక్ గౌడ్, కేశని యాదయ్య, బోసు వెంకటేష్, రేపని యాదయ్య, చెన్న వెంకటేష్, జగదీష్, గ్రామస్థులు, భక్తులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మెరుగైన వైద్యం అందించాలి

**ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్ర నికి చెందిన పెరుమాళ్ళ శివప్రసాద్ తండ్రి చంద్రయ్య ఆర్థిక పరిస్థితుల వలన పురుగుల మందు తాగి కల్వకుర్తి పట్టణ సమీపంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకోవడం జరిగింది బి ఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10,000 పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ ప్రధాన అనుచరుడు అజిలాపూర్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఉప్పల వెంకటేష్ కి రుణపడి ఉంటామని అన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి నిధుల నుండి నాలుగు లక్షల యాభై వేల 450,000-00 రూపాయలతో నూతన 3 ఐమాక్స్ లైట్లు మంజూరు చేయడం జరిగింది ఇట్టి ఐమాక్స్ లైట్లను గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించిన మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, ఈ సందదర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే గ్రామంలో వీధి లైట్లు మంజూరు చేయించిన ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి కి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంజన్ రెడ్డి, పబ్బతి వెంకటయ్య శ్రీకాంత్ గౌడ్, ఢిల్లీ ఆంజనేయులు, సొప్పరి శ్రీను, మహేష్, శేఖర్, వి శ్రీను, మల్లేష్, చెన్నయ్య, స్వామి, శంకరయ్య గౌడ్, నరసింహ గౌడ్, శ్రీపతి, రాము, శేఖర్, సత్తయ్య, బీముడు, గొర్రె అంజయ్య తాండ్ర శీను, మరల శీను, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, వడ్ల చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## నిరసనలు కేంద్ర ప్రభుత్వం పైన చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి, కేంద్రంలో అధికారం కి వచ్చి 12 సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు, ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటు చేయలేక, కేవలం ఓట్ల సందర్భంగా హిందూ ముస్లింల సెంటిమెంటు రాజేస్తూ ఓట్లు అడుగుతారు. ప్రధాని మోడీ కింది స్థాయి వర్గాలు అభివృద్ధి దిశలో వెళ్లే ఆలోచనలు ఎన్నడైనా చేశాడా, ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు వేస్తానన్న మోడీ, విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొస్తానన్న మోడీ, 12 సంవత్సరాలుగా ఎందుకు తేలేదు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 20 నెలలు మాత్రమే అయింది, అప్పుడే ఏది ఇవ్వలేదు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయలేదు అంటున్నారు. బిజెపి నాయకులు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళకు కనిపించడం లేదా, గతంలో 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకున్నా మాట్లాడని బిజెపి నాయకులు, నాడు మౌనంగా ఎందుకు కూర్చున్నారు, నేడు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని చేస్తుంది, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని రైతులకు సంవత్సరానికి 12000, ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, మరెన్నో పథకాలు అమలు చేస్తున్నాము. స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కొరకు నిరసనలు చేపట్టిన బిజెపి, రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు ప్రజలకు బిజెపి నాయకులు సమాధానం చెప్పాలి. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు తన మనుగడ కోసమే బిజెపి చేస్తున్న నిరసనలు ప్రజలు పెద్దగా పట్టించుకోరు, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తెలంగాణలో మరో పార్టీకి అవకాశం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం



**అగ్ని ధార న్యూస్ (రామగుండం):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఎన్టీపీసీ పరిధిలోని బృందావన్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ విగ్రహం వద్ద అక్కపాక రాజేశ్వరి- రాజయ్య, గుడిశాల సాంభవి- సాంబమూర్తి దంపతులు పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాలాజీ స్వీట్ హౌస్ వారు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన 4వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్ వచ్చిన భక్తులకు అన్నం వడ్డించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా ఎన్టీపీసీ ఏజీఎం శ్రీనివాస్ కూతురి జన్మదిన వేడుకలు...!

**ముఖ్యఅతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..!**




**అగ్ని ధార న్యూస్ ( రామగుండం):** ఎన్టీపీసీ సంస్థ ఏజీఎం తడక శ్రీనివాస్ సృజన దంపతుల కుమార్తె నక్షత్ర జన్మదిన వేడుకలు రామగుండం లోని తభిత ఆశ్రమంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి హాజరై ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు...అనంతరం ఆశ్రమ చిన్నారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, పిల్లలతో సరదాగా గడిపారు ....ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ "మన పుట్టిన రోజులను స్వప్రయోజనాలకే పరిమితం కాకుండా, సమాజంలోని అనాథలు, ఆశ్రయార్థులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిల్లలతో పంచుకోవడం ఒక గొప్ప మానవీయ విలువ అన్నారు. ఈ రోజు నక్షత్ర పుట్టినరోజు వేడుకలు తబిత ఆశ్రమంలో జరుపుకోవడం ద్వారా పిల్లల హృదయాల్లో సంతోషం నింపబడింది అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలి" అని పేర్కొన్నారు. అలాగే తడక శ్రీనివాస్ సృజన దంపతులను అభినందిస్తూ, నక్షత్రకు విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో జక్కన బాలు, బూడిద హర్ష, తోట రవి, కర్ణాకర్ ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు ...

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు సౌకర్యాలు కల్పించాలి**

**అధికారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ఆదేశం**



**అగ్ని ధారా: న్యూస్ /సెప్టెంబర్/3** మానకొండూరు నియోజకవర్గం వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, రాజకీయ పక్షాల నాయకుల తో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు అధికారులను ఆదేశించారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు లేక్ వ్యూ వద్ద మూడు పెద్ద క్రేన్లతో పాటు చిన్న క్రేన్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన చెప్పారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. వినాయక నిమజ్జనానికి విచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. మంచినీరు, వైద్య సేవలు కల్పిస్తామని ఆయన చెప్పారు. అన్ని శాఖల అధికారులు ఇక్కడే అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీపీఓ, మానకొండూర్ ఎంపీడీవో, తహశీల్దార్, వివిధ శాఖల అధికారులతోపాటు మానకొండూరు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, కొండ సురేష్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ.సి.పి 5 ఈ.పి.ఆపరేటర్ ఏఐటియుసి లో చేరిక.

**ఏఐటియుసి పై పసలేని ఆరోపణలు చేస్తున్న కొన్ని కార్మిక సంఘాలు.**




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో ఈ.పి ఆపరేటర్ గా పని చేస్తున్న రౌతు లక్ష్మి నారాయణ ఏఐటియుసి లో చేరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్ ఆయనకు కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్లా గౌడ్ మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం యూనియన్ నాయకులు త్యాగం చేసి ఎన్నో హక్కులు సాధించడం వల్ల నేడు కార్మిక వర్గం వాటిని అనుభవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిచిన తరువాత ఏఐటియుసి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తా ఉంటే ఓర్వలేని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై తమ అక్కసు ను వెళ్ళగక్కుతూ కార్మికుల ను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో గత పది సంవత్సరాలుగా అధికారం లో ఉన్న టిబిజికేఎస్ నాయకులు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎలాంటి సమస్యలు పరిష్కారం చేయకున్నా ఒక్క విమర్శ, ఆరోపణలు చేయని హెచ్.ఎం.ఎస్, సి.ఐ.టి.యు, ఐ.ఎన్.టి.యు.సి సంఘాల నాయకులు నేడు ఏఐటియుసి పై పస లేని విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎవరెన్ని ఆరోపణలు, విమర్శలు చేసినా ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పాటు పడుతామని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, గండి ప్రసాద్, దొంత సాయన్న, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, అజీం పాషా, బుర్ర భాస్కర్, ఎం.డి.రియాజొద్దిన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అనాధగా మారిన విద్యార్థిని ఆదుకోవాలి

**సరస్వతి పుత్రికకు సహాయం చేయండి.**

**కుడుదుల రవళికి హై స్కూల్ ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం.**

**అగ్నిధారన్యూస్, పెద్దపల్లి:** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుడుదుల రాజేందర్, రమ దంపతులు అకాల మరణం చెందగా వారి ఏకైక కూతురు రవళి అనాధ మారింది. కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రవళి తండ్రి రాజేందర్ రెండు సంవత్సరాల క్రితం వ్యవసాయ బావిలో పడి చనిపోగా, తల్లి రమ కూతురు రవళి బతుకు భారంతో కాలం వెల్లదీస్తున్నారు. ఈ క్రమంలో మరోమారు ఆ కుటుంబంలో విషాదం మిగిలింది. తల్లి రమ అనారోగ్యం కారణంగా అకస్మాత్తుగా వారం రోజుల క్రితం చనిపోయింది. పదవ తరగతి చదువుతున్న రవళి తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారింది. విషయం తెలుసుకొని తను చదువుతున్న కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, మానవతా దృక్పథంతో రవళికి పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి మాట్లాడుతూ రవళి తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరమని అన్నారు. విద్యార్థినిపై చదువుల కోసం తమకు వీలైన సహాయం చేస్తామని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాధ మారిన రవళికి భవిష్యత్తులో ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం, దాతలు చేయూతనివ్వాలని పాఠశాల చైర్ పర్సన్ సబ్బు రాజకుమారి సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది కె.శ్రీనివాస్ రెడ్డి కె. శ్రీవాణి. ఎమ్ ఎ. షకీల్ అహ్మద్ సీమ బేగం జి. ప్రేమలత కె. లక్ష్మణ్ ఎమ్. భూం రావులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల వ్యాపారస్తులు సహకరించాలి





## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం రోజున వినాయక నిమజ్జనం సందర్భంగా అయ్యప్ప స్వామి గుడి నుండి అమర్ నగర్,మజీద్ చౌరస్తా,జెండా చౌరస్తా మీదుగా మినీ ట్యాంక్ బండ్ వరకు శోభాయాత్ర ఏర్పాట్లను బుధవారం అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను, ఎలక్ట్రిసిటీ,జియో ఫైబర్ డిష్ వైర్లను గుర్తించి సంబంధిత అధికారులకు తొలగించవలసిందిగా ఆదేశించారు. అలాగే శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని దుకాణదారులు వారి దుకాణాల ముందు ఉన్నటువంటి సామాన్లను,వాహనాలను పెట్టరాదని పెట్టిన యెడల ట్రాఫిక్ పోలీసు వారు తీసుకువెళ్లడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి మండప నిర్వాహకులు పోలీసువారు సూచించిన విధంగా శుక్రవారం రోజు రాత్రి 12 గంటల వరకు ఆహ్లాదకరమైన వాతావరణంలో గణనాథుల నిమజ్జనం చేసుకోవాలని అలాగే ఎలక్ట్రిసిటీ వైర్ల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలను వెంట తీసుకురాకూడదని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వారి ఆధ్వర్యంలో మినీ ట్యాంక్ బండ్ వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రెండు భారీ క్రేన్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని ప్రతిఒక్కరు మున్సిపల్ పోలీస్ వారికి సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఆర్డీవో గంగయ్య,ఏసీపీ గజ్జి కృష్ణ,సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ ఎలక్ట్రిసిటీ డి ఈ తిరుపతి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్ మున్సిపల్ సిబ్బంది పోలీసు సిబ్బంది ఎలక్ట్రిసిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

**విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** రాష్ట్రీయ ఆవిష్కార అభయాన్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పెద్దపల్లి జిల్లా స్థాయి గణిత, సైన్స్ క్విజ్ క్లబ్ కోసం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ బుధవారం పెద్దపల్లి బాలికల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్, డి సి ఈ బి సెక్రటరీ డి. హనుమంతు, మండల విద్యాధికారి టి సురేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అరుణ పాల్గొని ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన సుమారు నూట యాభై మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల నుండి ప్రాథమికోన్నత స్థాయిలో ఐదుగురు, సెకండరీ స్థాయిలో ఐదుగురు విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు. సెకండరీ పాఠశాల స్థాయిలో బి. విక్రాంత్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), కే. భువన శ్రీ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), ఎన్. పరమేష్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), ఎస్. శ్రీ చరణ్ పీఎం శ్రీ (జెడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి), పి. అఖిల్ (టి జి ఎం ఎస్ లింగాపూర్),ఎలమెంటరీ స్థాయిలో బీ. ఠాగూర్ (జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), ఎం. సిద్ధార్థ (జడ్పిహెచ్ఎస్ వెంకటరావుపల్లి), ఎండి సాదుల్లా బడా (జెడ్పిహెచ్ఎస్ కనుకుల),సిహెచ్. చైత్ర (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), సిహెచ్ విజ్ఞ సాయి (టి జి ఎం ఎస్ ధరియాపూర్) రాష్ట్రస్థాయి గణిత, సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి మాధవి అభినందించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు బహుకరించారు. రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గణిత ఫోరం సభ్యులు పి.హరి ప్రసాద్, అబ్దుల్ రావు, భరత్ రెడ్డి, జి. మోహన్, భౌతిక శాస్త్ర ఫోరం సభ్యులు జక్కం శ్రీనివాస్, ఆర్. రాజేశ్వరరావు, కే. జగదీశ్వర్ రెడ్డి, వంశీకృష్ణ, జీవశాస్త్ర ఫోరం సభ్యులు జి. అంజన్ కుమార్, సాధన, కె. మహిపాల్ రెడ్డి, డి. శంకరయ్య పాల్గొన్నారు.

# యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌లోకి యుకి భాంబ్రి



**న్యూయార్క్:** భారత టెన్నిస్ ప్లేయర్ యుకి భాంబ్రి తొలిసారి గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో క్వార్టర్స్ మ్యాచ్‌లోకి ప్రవేశించాడు. యూఎస్ ఓపెన్ డబుల్స్ మ్యాచ్‌లో యుకి భాంబ్రి, తన భాగస్వామి మైఖేల్ వీనస్‌తో కలిసి మూడవ రౌండ్ మ్యాచ్‌లో గెలుపొందారు. జర్మనీ జోడి, నాలుగవ సీడ్ జంట కెవిన్ క్రావిట్జ్, టిమ్ పుట్జ్‌పై 6-4, 6-4 స్కోరుతో యుకి భాంబ్రి జోడి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను గంటా 23 నిమిషాల్లో ముగించారు. క్వార్టర్స్‌లో ఇండియన్ ప్లేయర్ జోడి .. క్రొయేషియాకు చెందిన నికోలా మెక్‌టిక్, అమెరికన్ ప్లేయర్ రాజీవ్ రామ్‌తో తలపడనున్నారు. 33 ఏళ్ల యుకీ భాంబ్రి గతంలో గ్రాండ్‌స్లాట్ టోర్నీల్లో ఎప్పుడూ ఫస్ట్ రౌండ్ దాటి వెళ్లలేదు. ఈ యేడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌లో అతను మూడవ రౌండ్ వరకు వెళ్లాడు.

# సందిగ్ధంలో స్థానిక ఎన్నికలు..

**స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులు సిద్ధం ప్రభుత్వం మాత్రం నోటిఫికేషన్‌పై మౌనం.**




**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై అధికార యంత్రాంగం పూర్తి స్థాయి సన్నాహాలు ప్రారంభించింది. కోర్టు కూడా రెండు నెలల్లోపు తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికల విషయంలో సందిగ్ధంలో ఉన్నట్టు అనిపిస్తుంది. జిల్లా స్థాయి అధికారులు ఓటర్ జాబితాలు ఖరారు చేసి, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల వరకు అన్ని చర్యలు చేపట్టారు. అయితే, ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలకమైన అధికారిక నోటిఫికేషన్ మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయలేదు. దీంతో ఎన్నికలపై అనిశ్చితి ముసురుకోవడంతో పాటు, ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. “అధికారులు సిద్ధంగా ఉన్నారు.. కోర్టు ఆదేశాలు కూడా స్పష్టంగా ఉన్నాయి.. అయితే ప్రభుత్వం ఎందుకు నోటిఫికేషన్ విడుదల చేయడంలో ఆలస్యం చేస్తోంది?” అనే ప్రశ్న ఇప్పుడు ప్రతిచోటా వినిపిస్తోంది. గతంలో ఎన్నికలను వాయిదా వేసిన అనుభవం ఉండటంతో, మరోసారి అదే దారి పట్టే ప్రయత్నమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యానికి పునాది అయిన స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడితే, ప్రజల హక్కులు, స్థానిక పాలన దెబ్బతిం టుందని రాజకీయ వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవిశ్వాసం పెరిగే ప్రమాదముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నింగినంటిన బంగారం ధరలు



భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది. 2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది. మంగళవారం కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.1,26,100కి చేరింది. గడిచిన మూడు సెషన్లలో కిలో వెండిపై రూ.7,100 పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ లోహం ధర ఏకంగా 40.58 శాతం ఎగిసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 89,700గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 3,477.41 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్‌ల అనిశ్చితి, ఫెడ్ స్వతంత్రతపై ఆందోళనలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, భౌగోళిక ఆందోళనలు బంగారు ధరలను పెంచాలని నిపుణులు భావిస్తున్నారు.

## ఔషధాలపై 200 శాతం టారిఫ్‌లు!




విదేశీ ఔషధాలపై 200 శాతం టారిఫ్‌లను విధించే యోచనలో ఉన్నామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఎదురైన ఔషధ లోటు సంక్షోభం నేపథ్యంలో దేశీయ ఔషధ ఉత్పత్తిని పెంచాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే ఆటోమొబైల్స్, స్టీల్ వంటి వస్తువులపై విధించిన టారిఫ్‌లను ఔషధ రంగానికి విస్తరించే పనిలో ఉన్నారని స్పష్టమవుతోంది. చాలా ఔషధాలపై ఎలాంటి సుంకాలు లేకుండా ఇప్పటి వరకు అనుమతిస్తోంది. అయితే ఫార్మాపై సుంకాల పెంపు అమలకు ఏడాది నుంచి ఏడాదిన్నర వరకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంది. తద్వారా కంపెనీలు స్థానిక తయారీ, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించడానికి వీలుంటుంది. ఔషధాలపై 200 శాతం సుంకాల అమలు 2026 చివరి నుండి ప్రారంభం కావచ్చని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. ఈ టారిఫ్‌లు అమెరికాలో ఔషధ ధరలను భారీగా పెంచనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత నిల్వలు 6 నుంచి 18 నెలలు సరిపడ ఉన్నాయని అంచనా. అమెరికా ఈ నూతన టారిఫ్ ప్రతిపాదనలు భారత్, చైనా నుంచి వచ్చే ఔషధాలపై ఎక్కువ ప్రభావం చూపనున్నాయి.

# మరింత చౌకగా భారత్‌కు రష్యా ముడిచమురు




ఓవైపు రష్యాతో చమురు వాణిజ్యాన్ని తగ్గించుకో వాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి చేస్తున్నది. అయితే అమెరికా బెదిరింపులు, విమర్శలు కొనసాగుతున్న ప్పటికీ, భారతీయ చమురు కంపెనీలకు రష్యా ముడి చమురు మరింత చౌకగా లభిస్తోంది. రష్యా గ్రిడ్ నుంచి చమురు ఆఫర్ పొందిన వ్యక్తులు దీని గురించి వెల్లడిస్తూ.. ఇటీవల బ్రెంట్ చమురు కంటే 3-4 డాలర్లు తక్కువకే లభించినట్టు చెప్పారు. ఇవే ధరలు సెప్టెంబర్ ఆఖరి వారంతో పాటు అక్టోబర్ నెల సరఫరాకు కూడా వర్తిస్తుంది. గతవారం రష్యాకు చెందిన ఉరల్స్ గ్రేడ్ చమురు బ్యారెల్‌కు 2.5 డాలర్ల తక్కువకే వచ్చింది. అంతకుముందు జూలైలోనూ 1 డాలర్ డిస్కౌంట్‌తో చమురు లభించింది. మరోవైపు అమెరికా నుంచి రవాణా అయ్యే చమురు సాధారణ రేట్ల కంటే ఎక్కువగా, బ్రెంట్‌తో పోలిస్తే 3 డాలర్లు ఎక్కువగా ఉందని అనలిస్టులు చెబుతున్నారు. రష్యా ఎగుమతి చేసే చమురులో ఉరల్స్ గ్రేడ్ ముఖ్యమైనది. దీన్ని రాష్య నుంచి ప్రపంచంలోని అనేక దేశాలకు సరఫరా చేస్తారు. గత కొంతకాలంగా సముద్ర మార్గంలో ఈ చమురును భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకుంది. కాగా, అమెరికా ఎంత ఒత్తిళ్లకు గురి చేసినప్పటికీ భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరా దేశంగా కొనసాగుతోంది. జూలై నెలలో రూ. 31,775 కోట్ల విలువైన చమురును రష్యా నుంచి మనదేశం కొనుగోలు చేసింది. ఇది మనదేశ దిగుమతుల్లో 31.4 శాతం వాటాను దక్కించుకోగా, ఆ తర్వాత ఇరాక్ 17.1 శాతం, అరేబియా 16.1 శాతం, యూఏఈ 11.8 శాతం కలిగి ఉన్నాయి.

# మేడారం జాతరకు 1500 కోట్లు కేటాయింపు



**ములుగు :** సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మంత్రులు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ను పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై సూచనలు చేసారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలి. మహా మేడారం జాతర లోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టండి. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టండని అన్నారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుంది. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలి . సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలి. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నాం. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించింది . అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తాం . జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి గారికి చూయించి అప్రూవల్ తీసుకుంటామని అన్నారు. ముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు మాస్టర్ ప్లాన్ పై ముందుకు వెళ్తాం. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తాం. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామని అన్నారు.

# మందు బాబులకు అలెర్ట్



**హైదరాబాద్ :** గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో వైన్ షాపులు రెండు రోజులు మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే.. స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్ లకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా శాంతి భద్రతల పరిరక్షణకు, భక్తులు ఇబ్బందులు లేకుండా నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు దోహదపడనున్నాయి.

**జిల్లా స్థాయిలో నిబంధనలు..**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ ఇదే తరహా ఆంక్షలు అమలవుతున్నాయి. ఆదిలాబాద్‌లో ఈ నెల 4వ తేదీ నుంచి.. అంటే రేపు ఉదయం 6 గంటల నుంచి.. 6వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ప్రాంతాలవారీగా వైన్ షాపులు బంద్ చేయాలని స్థానిక అధికారులు ఆదేశించారు. పెద్దపల్లితో సహా పలు జిల్లాల్లో ఈనెల 5న మద్యం దుకాణాలు మూసివేయాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాలు నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు తీసుకున్నారు. గణేష్ నిమజ్జనం సమయంలో తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో.. ఈ చర్యలు రవాణా భద్రతకు కూడా తోడ్పడనున్నాయి. ఈ నెల 6, 7 తేదీలలో హైదరాబాద్ నగరంలో భారీగా వినాయక నిమజ్జనం జరగనుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనం సెప్టెంబర్ 6వ తేదీన జరగనుంది. ట్యాంక్ బండ్‌పై ఈ రెండు రోజులు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీనికి అనుగుణంగా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలను అమలు చేయనున్నారు. నిమజ్జనం కార్యక్రమం సులభంగా.. భద్రంగా జరిగేలా పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నాయి. పెద్ద పెద్ద గణపతి విగ్రహాల నిమజ్జనం సమయంలో ప్రత్యేక క్రేన్‌లు, ఇతర రక్షణ చర్యలు చేపట్టనున్నారు. ఈ నిబంధనలు భక్తులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఇదిలా ఉండగా.. సెప్టెంబర్ 6న నిర్వహించే ఈ శోభాయాత్రకు కేంద్ర హోం మంత్రి అబిత్ షా రానున్నారు. బడా గణేష్ నిర్వాహకులు భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు హోం మంత్రి అమిత్ షా పాల్గొనబోతున్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి




**కరీంనగర్ :** ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100% పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సృజనాత్మకతతో ఈ గడియారంలో పాఠశాల విద్యలో అవలంబించాల్సిన 12 అంశాలను సూచికలుగా పొందుపరిచి రూపొందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన లాంగ్వేజ్ లాంతర్న్, ఇంగ్లీష్, హిందీ, తెలుగు క్లబ్బు, సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌కు పార్టీని ధిక్కరించిన కవితపై వేటు వేయడం సరైన నిర్ణయం

**కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి మల్లారెడ్డి**

**హైదరాబద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి పార్టీ అధినేత కెసిఆర్.. ఆయన కుమార్తె కవితను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె తన ఎమ్మెల్సీ పదవి కూడా రాజీనామా చేశారు. ఈ విషయంపై తాజాగా మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. బిఆర్ఎస్‌కు పార్టీని ధిక్కరించిన కవితపై వేటు వేయడం సరైన నిర్ణయమని ఆయన అన్నారు. కెసిఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదని.. పార్టీనే ముఖ్యమని ఆయన తెలిపారు. “దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలోనూ జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలే ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం ఆయన పార్టీని నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సిబిఐ మాత్రమే కాదు.. ఎవరు ఏమీ చేయలేరు. సిబిఐ పేరుతో కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టాలని అనుకోవడం కరెక్ట్ కాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోంది” అని మల్లారెడ్డి ) అన్నారు.


## కవిత అన్నీ మార్చేశారు.. ఇంటిపేరుతో సహా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌కు గురైన తర్వాత పార్టీలో రాజకీయ వేడి మరింత రాజుకుంది. ఆమెపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న పార్టీ శ్రేణులు ఇప్పుడు ఒక కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చాయి. ఇప్పటివరకు ‘కల్వకుంట్ల కవిత’గా ఉన్న ఆమెను... ఆమె భర్త ఇంటిపేరైన ‘దేవనపల్లి కవిత’గా పిలవడం మొదలుపెట్టారు. ఈ అంశం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారనే కారణంతో కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు ఆమెపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఆమె దిష్టిబొమ్మలను దహనం చేయడమే కాకుండా, పార్టీ కార్యాలయాల్లోని ఆమె పోస్టర్లు, బ్యానర్లను తొలగించారు. అదే సమయంలో ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ఖాతాల్లో ఆమెను పెద్ద ఎత్తున అన్‌ఫాలో చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె ఇంటిపేరు వివాదం ముదిరింది. ‘కల్వకుంట్ల’ అనే ఇంటిపేరును వాడటానికి కవితకు అర్హత లేదని, ఆమెను ‘దేవనపల్లి కవిత’గానే పిలవాలంటూ కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదానికి మరింత బలం చేకూరుస్తూ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ‘బీఆర్ఎస్ పార్టీ న్యూస్’ అనే ఎక్స్ (ట్విట్టర్) ఖాతా నుంచి ఒక పోస్ట్ రావడం కలకలం రేపింది. “ఇన్ని రోజులు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఫేక్ న్యూస్ బెడద ఉండేది. ఇప్పుడు కొత్తగా దేవనపల్లి కవిత వర్గం నుంచి ఫేక్ సమస్య మొదలైంది. ఐదేళ్ల క్రితం తెలంగాణ భవన్‌లో జరిగిన ఫైర్ యాక్సిడెంట్ వీడియోను ఇప్పుడు జరిగింది అంటూ జాగృతి అల్లరి మూకలు ప్రచారం చేస్తున్నాయి” అని ఆ ట్వీట్‌లో ఆరోపించారు. పార్టీకి సంబంధించిన అధికారిక ఖాతానే ఆమెను ‘దేవనపల్లి కవిత వర్గం’ అని సంబోధించడం, ఆమెకు, పార్టీకి మధ్య దూరం ఎంతగా పెరిగిందో స్పష్టం చేస్తోంది. ఈ పరిణామంతో కవిత వర్సెస్ బీఆర్ఎస్ పోరు మరింత తీవ్రరూపం దాల్చినట్లయింది.

## నెల రోజులపాటు పోరాటాలు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు నెలరోజుల పాటు పోరాటాల కొనసాగిస్తామని ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ అన్నారు. బుధవారం అయన ప్రెస్ క్లబ్ లో మీడియాతో మట్లాడారు. పెన్షన్లు పెంచాలి నూతన పెన్షన్లు ఇవ్వాలి అని నినాదంతో నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయి. ఈనెల తొమ్మిదిన పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన మహా గర్జన నిర్వహించ అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో నిర్వహిస్తాం. ఈ మాసం అంతా ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలని నిర్ణయించాం. ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీల వైఖరిపై పోరాటం ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 8న పెన్షన్ పెంచాలి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి అనే ప్రధాన డిమాండ్లపై 33 జిల్లా కేంద్రాలలో ఉండే జిల్లా కార్యాలయాలను దిగ్బంధనం చేస్తాం. 12న తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. సెప్టెంబర్ 20న ఎల్బీనగర్ మొదలుకొని కోదాడ జగ్గయ్యపేట బార్డర్ వరకు హైదరాబాద్ విజయవాడ రహదారి దిగ్బంధనం.

నిర్యాణము



స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం.. భాద్రపద శు॥ తదియ
తేది: 25-08-2025 సోమవారం రాత్రి 2 గం॥ లకు మా తండ్రి గారైన
బ్రహ్మశ్రీ **అమరవాది చంద్రమౌళి** గారు పరమపదించినారని
తెలుపుటకు చింతిస్తున్నాము.

తేది: 04-09-2025 గురువారం దశదినకర్మ
తేది: 05-09-2025 శుక్రవారం ఏకాదశ, ద్వాదశదిన కర్మలు
జరుపబడును. కావున తామంతా సకాలమున
విచ్చేసి మా తండ్రి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.

ఇట్లు

భార్య:- అమరవాది సోమమ్మ గారు,
కూతురు, అల్లుడు:
ఉలిమళ్ళ గోపినాథ్, అనురాధ.
మనుమలు మరియు మనుమరాళ్ళు:
డా॥ అమరవాది శ్రీకర్,
డా॥ అమరవాది శ్రీదీప్,
అమరవాది అద్విత్‌చంద్ర,
అమరవాది అనన్య,
నవీన & శరత్,
భావన & రంజిత్.

కుమారులు, కోడళ్ళు:
డా॥ అమరవాది రవీంద్రమోహన్
డా॥ అమరవాది ఝాన్సీ
అమరవాది సుధాకర్
అమరవాది మనోహర్
అమరవాది ఉమాదేవి.

కార్య స్థలం:
గ్రామం: తాళ్లసింగారం,
మండలం: నూతనకల్,
జిల్లా: సూర్యాపేట.

ఆశీర్వచనం మరియు ఇష్టబంతి- తేదీ: 05-09-2025 ,
శుక్రవారం మ: 1- 30 ని॥ లకు

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com